# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 27 ఆగష్టు , 2025 | 16 పేజీలు




# ఈ పాపం ఎవరిది..?

తిల పాపం.. తల పిడికెడు.. యూరియ కోసం అష్టకష్టాలు పడుతున్న రైతులు..




2 లో..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కర్నుని చావుకు కారణాలు ఎన్నో అన్నట్లు.. రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటుండంతో తెలంగాణ రాష్ట్రంలో గత నెల రోజులుగా లక్షలాది మంది రైతులు యూరియ కోసం అష్టకష్టాలు పడుతున్న, రైతుల కష్టాలను గట్టెంకించిన నాథుడు నేటికి కనిపించక పోవడంతో కరీంనగర్ జిల్లాలో రైతాంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరుగుతున్నారు. ఎక్కడ చూసిన పత్తి, వరి పంటలు ఎరువులు లేక పెరుగుదల లేక ఎరుపు వారి పోతుండడంతో, కరీంనగర్ జిల్లాలో యూరియ కోసం రైతులు అర్ధరాత్రి నుండి మధ్యాహ్నం వరకు క్యూలైన్లు కట్టిన, ఆ లైన్‌లలో చెప్పులు, పట్టదారు పాస్‌బుకులు, చివరికి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను క్యూలైన్‌లో కట్టిన, పొద్దంత నిరిక్షించిన ఒక్క యూరియ బస్తా రైతుకు దొరకకపోవడం వెనుక.. ఈ పాపం ఎవరిది..? కేంద్ర ప్రభుత్వానిదా..? రాష్ట్ర ప్రభుత్వానిదా..? తెలంగాణలో ఖరీఫ్ సీజన్‌లో ఇన్ని లక్షల ఎకరాలలో వరి, పత్తి పంటలతో పాటు అపరాల పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారో..? వ్యవసాయ శాఖ నుండి పక్క నివేదికలు తీసుకుని, కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవడంలో ప్రభుత్వం దారి తప్పిందా..? అంటూ విద్యావంతులైన రైతులు ప్రభుత్వాలపై దుమ్మెతి పోస్తున్నారు.

## రైతులు అధైర్య పడవద్దు..



నిరంతరం యూరియా సరఫరా చేస్తాం.. రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరా.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2 లో..

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ ..

హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ






సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త : దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు.

2వ పేజీలో...

## విదేశీ ఉపాధికి భరోసాగా టామ్ కామ్

టామ్ కామ్ పై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి

విదేశీ ఉపాధి అవకాశాల పట్ల ఆసక్తి గల వారికి అయ్యే ఖర్చులో 20శాతం జిల్లా నుంచి సబ్సిడీ : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2వ పేజీలో...

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందన్నా రు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం




జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు. చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది..?

### తిల పాపం.. తల పిడికేడు..

### యూరియ కోసం అష్టకష్టాలు పడుతున్న రైతులు..

మొదటిపేజీ తరువాయి

సోమ, మంగళవారాలలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లో రైతులు వ్యవసాయ సహాకార సంఘాల వద్ద, రైతు వేదికల్లో అంతంత మాత్రంగా నిల్వ ఉంచిన ఎరువులు దుకాణాల వద్ద రాత్రి, పగలు తేడా లేకుండా అన్నదాతలు క్యూలైన్‌లు కట్టారు. హుజురాబాద్ వ్యవసాయ సహాకార సంఘంలో రైతులు పోలీసులతో వాగ్వాదానికి దిగగా, మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో వ్యవసాయ సహాకార సంఘానికి 450 బస్తాల యూరియ రాగా, రాత్రి 4గంటల నుండి వెయ్యి మందికిపైగా రైతులు సహాకార సంఘం వద్ద ఒక పక్క చెప్పుల క్యూలైన్‌లు, మరో పక్క రైతులు బారులు తీరారు. గోదాంలో ఉన్న బస్తాలకు క్యూలైన్‌లో ఉన్న రైతుల సంఖ్యకు సరిపడ లేకపోవడంతో ఉన్న బస్తాలను పంపిణీ చేయడానికి వ్యవసాయ సహాకార సంఘం అధికారులు, పోలీసులు మళ్ల గుల్లాలు పడ్డారు. ఒక్కొక్క రైతు తెల్లవారుజామున 4గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు ఒక్క యూరియ బస్తా కోసం లైన్‌లు కట్టారు. చివరికి పోలీసుల సహాకారంతో 450మందికి ఒక్కొక్క బస్తా చొప్పున యూరియ పంపిణీ చేయడంతో టోకెన్లు దొరకనివారు, యూరియ బస్తాలు దొరకని రైతులు అధికారులపై, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శాపనర్దాలు పెట్టారు. హుజురాబాద్ డివిజన్‌లో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు ఆలస్యంగా కురియడంతో వరినాట్లు కేవలం 60శాతం మాత్రమే వేయగలిగారు. చాలా గ్రామాలలో వరినార్లు ముదిరిపోయి, వానకాలం పంటలకు భూములు నోసుకోలేదు. వీణవంక మండల కేంద్రంలో 25రోజుల క్రితం ఆ మండల రైతాంగం రోడ్డుపై బైఠాయించి గగ్గోలు పెట్టినప్పటి నుండి జిల్లా అధికార యంత్రాంగం స్పందించిన, జిల్లా మంత్రులు స్పందించిన హుజురాబాద్ డివిజన్‌లోని రైతాంగానికి ఎంతో కొంత మేలు జరిగి ఉండేది. హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, చెల్పూర్, తనుగుల, ధర్మారం, వెనుకపల్లి, బొమ్మకల్, శంకరపట్నం మండలాలలోని సింగిల్‌విండోల వద్ద నిత్యం వేలాది మంది రైతులు యూరియ బస్తాల కోసం క్యూలైన్‌లు కట్టి అష్టకష్టాలు పడుతున్న ఈ డివిజన్ నుండి రైతుల ఓట్లను వెయ్యించుకుని, అధికారంలోకి వచ్చిన పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు, ఇంచార్జిలు, మాజీ మంత్రి, ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు, హుజురాబాద్ శాసనసభ్యులు, అధికార పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలు అతిరథ మహారథులు ఉండి ఓట్లేసి గెలిపించిన రైతాంగాన్ని వారి కడుపులో పుట్టిన బిడ్డలను ఎరువుల బస్తాల కోసం క్యూలైన్‌లలో గంటల తరబడి నిలబడే దుర్బర పరిస్థితులను దాపరింపజేసిన నేతలపై రైతన్నలు శాపనర్థాలు పెడుతున్నారు. అధికార పార్టీ నేతలను ఎరువుల కోసం ప్రశ్నిస్తే.. కేంద్ర ప్రభుత్వ ఆసమర్థత అని, కేంద్ర ప్రభుత్వ ప్రజాప్రతిని ధులను ప్రశ్నిస్తే.. రాష్ట్ర ప్రభుత్వ చేతకాని తనమని ఒకరిపై ఒకరు నిందలు మోపుకోవడమే తప్ప.. ఒక రైతుకు నాలుగు బస్తాలు యూరియ అందించిన పాపాన పోలేదు. రాజకీయ పార్టీల గెలుపు కోసం ఈ క్యూలైన్‌లలో నిలబడుతున్న రైతాంగం ఈ పార్టీల జెండాలు మోయలేదా..? మీ పార్టీలకు జై కొట్టలేదా..? మీకోసం పనులన్ని పొగొట్టుకుని ఓటు హక్కును జన్మ హక్కుగా భావించి, ఎన్నికల రోజున గంటల తరబడి ఆ రోజు మీ కోసం క్యూలైన్‌లో నిలబడి మీకు ఓట్లు వేసిన పాపానికి పాలక ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా పనిచేయవల్సింది పోయి, అన్నం పెట్టే రైతన్నలకు ఎరువులు సరఫరా చేయడంలోనే ఇంత నిర్లక్ష్యం చూపితే.. రేపు రానున్న రోజుల్లో రాజకీయ పార్టీలు, ఆ పార్టీలలోని అన్ని స్థాయిల నేతలు ఓట్ల కోసం మా గ్రామాలకు రారా..? అప్పుడు మేము తిల పాపం.. తల పిడికెడు నువ్వులు చేతపట్టుకుని గ్రామాలలో తర్పణం వదిలితే.. ఓటర్ విలువ, అన్నం పెట్టే రైతన్నల విలువ ఆయా పార్టీల నేతలకు తెలిసివస్తుందని, అప్పుడైన కనువిప్పు కలిగితే.. మట్టిని పిసికుతూ వ్యవసాయాన్ని కొనసాగిస్తాం.. లేకపోతే వ్యవసాయానికి రాం రాం చెబుతామంటూ.. రైతులు పాలక ప్రభుత్వాలను తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

# రైతులు అధైర్య పడవద్దు

### నిరంతరం యూరియా సరఫరా చేస్తాం

### రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరా

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** యూరియా సరఫరా రైతులకు సరిపడ అందించడం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు. జగిత్యాల జిల్లాలోని కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి, డి ఏ ఓ, డి సి ఓ, మండల వ్యవసాయ అదికారులు, ప్యాక్స్ సీఈఓలతో మంగళవారం సమీక్ష సమావేశం మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమర్ నిర్వహించగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో రైతుల అవసరా లను దృష్టిలో ఉంచుకొని యూరియా ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందన్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 20 మండలాలు, 51 ప్యాక్స్ ల (మొత్తం 97 అవుట్లెట్లు) ద్వారా రైతులకు ఎరువులు అంద జేస్తున్నామ న్నారు. 2024 ఆగస్టు వరకు: 27,479 మెట్రిక్ టన్నులు (6,10,644 సంచులు) 2025 26 2: 25,502 (5,66,716) 2,03,854 మంది లబ్ది పొందిన రైతులు ఉన్నారని తెలిపారు. సొసైటీలకు మొత్తం సరఫరాలో 63 శాతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఇప్పటి వరకు పంపిణి చేసామని లక్ష్మణ్కుమార్ వివరించారు. 2024 ఆగస్టు వరకు 13,942 మెట్రిక్ టన్నులు (3,09,822 సందులు), లబ్దిపొందిన రైతులు 98,806,2025 ఆగస్టు 26 వరకు 16,049 మెట్రిక్ టన్నులు (3,56,645 సంచులు), లబ్దిపొందిన రైతులు 1,27,694 మంది కాగాజిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతోందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే రైతుల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ మంత్రి తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్యాక్స్ , ప్రైవేట్ అవుట్ లెట్ల ద్వారా సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. భాస్కర్, డి సి ఓ మనోజ్ కుమార్, సంబంధిత మండల వ్యవసాయ అదికారులు , ప్యాక్స్ సీఈఓ లు పాల్గొన్నారు.

# విదేశీ ఉపాధికి భరోసాగా టామ్ కామ్

### *టామ్ కామ్ పై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి*

### *విదేశీ ఉపాధి అవకాశాల పట్ల ఆసక్తి గల వారికి అయ్యే ఖర్చులో 20శాతం జిల్లా నుంచి సబ్సిడీ : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష*

### *టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్*

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. విదేశీ ఉపాధికు భరోసా గా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు , అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల పై ట్రెయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు

## -అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేయడం జరుగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని 29 వ వార్డులో గంగాధర్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నవిగత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు నిర్మాణం చేపట్టలేదు అని అన్నారుఎలాంటి బేధాలు లేకుండా స్యాచురేషన్ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణ కార్యక్రమం అమలు జరుగుతుందని అన్నారుఆడంబరాలకు పోకుండా ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల గృహ నిర్మాణం మంజూరుతో 600 చదరపు అడుగులలో గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని తెలిపారుఈ మూడు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ సమయంలో ఇల్లు లేని ప్రతి కుటుంబాన్ని ఇంటి వారిని చేసే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందిఈ ప్రాంతమంతా ముదిరాజ్ సామాజిక వర్గం నివసించే ప్రాంతం ఈ ప్రాంతంతో నాకు ఉన్న అనుబంధం అందరికి తెలిసినదే ఆ రోజు ఈ ప్రాంతానికి బడి మరియు దగ్గులమ్మ గుడికి స్థలాన్ని కేటాయించాను కమ్యూనిటి భవనానికి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించానుగతంలో నూకపల్లి ప్రాంతంలో స్థల సేకరణ చేసి 4000 ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానుతదుపరి కాలం నాకు అదృష్టం బాగా లేక ఓటమి కావడం తెలంగాణ ఉద్యమ సమయం కావడం తదుపరి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం రాష్ట్రంలో బిఅరెఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం గృహ నిర్మాణ కార్యక్రమం నిలిచిపోయిందినూకపల్లి అర్బన్ కాలనీలో అసంతృప్తితో మిగిలి పోయిన వివిధ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి గారిని కలిశానుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నూకపల్లి అర్బన్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 52 కోట్లు కేటాయించారు త్వరలోనే గృహ నిర్మాణ కార్యక్రమానికి మంజూరు చేస్తారుఈ ప్రాంతంలో రహదారి సమస్య ఉంటే నేను చొరవ తీసుకుని రహదారి సమస్యను పరిష్కరించాను భవిష్యత్ లో ఏ సమస్య ఉన్న మీ అందరికీ తోడుగా ఉంటా సమస్యల పరిష్కారానికి తోడుగా ఉంటానుఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య , రమేష్ రావు , కాంగ్రెస్ నాయకులు నీలం పెద్దులు, నాంచారి రాజు, బొల్లి శేఖర్ , యువజన కాంగ్రెస్ నాయకులు భీరం రాజేష్ , గుండ మధు , గిరిధర్ కట్ట రాం నారాయణ , సత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యం తగదు

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**జగిత్యాల, టౌన్ ప్రభాత వార్త:**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ఈ యాత్ర జగిత్యాల నుంచే ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చా రు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాలులో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, మంగళవారం జర్నలిస్టుల జాయినింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి ఆధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభు త్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మ రించాయని ఆయన విమర్శించారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఆ సంఘాల పట్ల జర్నలిస్టులు పూర్తి విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాల నుంచి చాలా మంది జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరడం ద్వారా సంఘం మరింత బలపడిందని అన్నారు. ఫెడరేషన్ లో చేరిన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ ఇమ్రాన్, నాయకులు కోటగిరి దశరథం, గుండెటి రాజు తదితరులను ఆయన యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శిపులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ,జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జైపాల్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు ఉత్తం మహేష్, రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆర్. శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆముదం లింగారెడ్డి, సహాయ కార్యదర్శి కాంతారావు, కోశాధికారి మేనేని శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు నగేష్, కొప్పుల శ్రీధర్, ముల్కల రాజేశం, భూమి వేణు మాధవ్, సీహెచ్ రోజా, దూడ జీవన్, బి.లావణ్య, ఎండి ఆజం, దూడం శ్రీశైలం, ప్రవీణ్, మోహన్ రావు, వంగల రమేష్, గుగ్గిల సత్యనారాయణ, బాస మహేష్, శ్రావణ్,శ్రీనివాస్, భోగ సాగర్, మాణిక్యం గంగాధర్, దాదాపు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మిస్టరీగా మారిన మైనర్ బాలిక మృతి

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**

మండలంలోని రంగంపేట గ్రామానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాలిక మృతి మిస్టరీగా మారింది. మృతురాలు సోమవారం ఉదయం తన ఇంటిలో ఉండగా ఫిట్స్ మరియు గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతుందని ఆమెను తన తండ్రి ఇల్లంతకుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.అయితే అప్పటికే బాలిక మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించి అమ్మాయి శవాన్ని మార్చు రిలో భద్రపరిచారు.సోమవారం బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుగుతున్న క్రమంలో కుటుంబ సభ్యులు ఆ అమ్మాయి మరణానికి కారణాలు వేరేలా ఉన్నాయని తెలపడముతో పోలీసులు అవాక్కయ్యారు.మృతికి కారకులైన మండలములోని గాలిపెల్లి గ్రామానికి చెందిన పిల్లి వినోద్,జాషు,మరియు రంగంపేట గ్రామానికి చెందిన సతీష్ అను యువకులు ఆ అమ్మాయిని బెదిరించి శారీరకంగా వాడుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.మృతురాలు తాను కొన్ని రోజుల కిందట రాసుకున్న సూసైడ్ నోట్ కూడా లభించడముతో పోలీసుల భద్రత లో మంగళవారం శవ పంచనామా మరియు పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం మరియు పోస్టుమార్టం నివేదిక తదుపరి చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై అశోక్ తెలిపారు.కాగా సూసైడ్ నోట్ లో పేర్కొన్న ముగ్గురిలో ఒకరు పోలీసుల అదుపులో ఉన్నట్లు అనధికారిక సమాచారం.




# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గజసింగవరం గ్రామానికి చెందిన రాజలింగు సతీష్ (36) యువరైతు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత చెందాడు. మృతుని బంధువులు పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు సతీష్ వ్యవసాయ భూమిలో 8 నెలల క్రితం బోరు వేసి నీరు పడకపోవడంతో ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొన్నాడు. అదేవిధంగా ఉపాధి నిమిత్తం హార్వెస్టర్ కొనుగోలుకు చేసిన అప్పులను తీర్చలేక మనస్తాపంతో ఐదు రోజుల క్రితం పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి సతీష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని భార్య మానస ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొని ఇద్దరికి గాయాలు

**మల్యాల, ప్రభాతవార్త:**



మల్యాల మండలం కొండ గట్టు దిగివ స్టేజ్ వద్ద మంగళవారం రెండు కార్లు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అడవుల జ్యోతి భర్త లక్ష్మణ్ తన కారులో డ్రైవర్ ఉదయ్ కుమార్ తో కలిసి హైదరాబాద్ వెళ్లేందుకు బయలుదేరగా, కొండగట్టు వద్ద రంగు నరసింగు అనే వ్యక్తి తన కారును అతివేగంగా ఆజా గ్రత్తగా నడిపి ఎదురుగా వచ్చిన కారును ఢీకొనగా లక్ష్మణ్ కు తీవ్ర గాయాల య్యాయని, ఈ మేరకు లక్ష్మణ్ బావమరిది సాయి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు,

# వృద్ధురాలి ఇంట్లో చోరీకి యత్నం

**ప్రభాతవార్త కొనరావుపేట:**



కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాటిపెల్లి కాంతవ్వఅనే వృద్ధురాలి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి యత్నిం చారు. కాంతవ్వ గత వారం రోజుల క్రితం కూతురు ఇంటికి వెళ్లి మంగళ వారం సాయంత్రం ఇంటికి వచ్చింది. ఇల్లు తాళం పగులగొట్టి ఉండే సరికి గ్రామస్తులకు సమాచారం అందించింది. ఇంట్లో వస్తువులు ఏమీ పోలేదని గ్రామస్తులు తెలిపారు వృద్ధురాలి మనవడు కోనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# ఒంటరితనం భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

**చందుర్తి ఆగస్టు26: ప్రభాతవార్త:**

ఒంటరితనం భరించలేక ఓ వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పన సంఘటన చందుర్తి మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది, పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన పల్ల లస్మయ్య (80) అనే వృద్ధుడు ఒంటరితనం భరించలేక మండల కేంద్రం శివారుల్లోని ఓ రైతుకు చెందిన గుడిసెలో ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు.మృతుడి భార్య గత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయింది. అప్పటి నుండి ఒంటరిగా ఉంటున్న లస్మయ్య గత కొంత కాలంగా పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడు తున్నాడు. సోమవారం రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. కుటుంబ సభ్యులు అతడి కోసం చుట్టుపక్కల గాలించిన ఆచూకీ లభించలేదు. మంగళవారం ఓ రైతు పొలం వద్దకు వెళ్లే సరికి ఉరి వేసుకుని కనిపించాడు. సదరు రైతు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. మృతుడి కుమారుడు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జిల్లాల రమేష్ తెలిపారు.

## మట్టి వినాయకులతో పర్యావరణ పరిరక్షణ

భీమారం, ప్రభాతవార్త:



మట్టి వినాయకుని పర్యావరణ పరిరక్షణ పరిరక్షించబడుతుందని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు అన్నారు. వినాయక చవితి సందర్భంగా పాఠశాల విద్యార్థులు స్వయంగా మట్టితో గణపతి విగ్రహాలు తయారు చేసి, పర్యావరణ పరిరక్షణలో ఒక అద్భుతమైన సందేశాన్ని అందించారు. ప్రకృతికి గౌరవం, పిల్లలకు విమ్యట్టి నీటిలో కలిసిపోయే స్వభావం వలన ప్రకృతికి ఎటు వంటి నష్టం జరగదన్నారు.ఈ ప్రయత్నం ద్వారా విద్యార్థులు ఒక విలువైన బోధ నేర్చుకున్నారని,"పండుగలు ఆనందానికి మాత్రమే కాదని, ప్రకృతి పరిరక్షణకు కూడా దారి చూపాలి" అన్న సత్యాన్ని తెలుసు కోవాలన్నారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ పల్లికొండ గణేష్ మాట్లాడుతూ "మన పిల్లలు మట్టితో గణపతి తయారు చేయడం ద్వారా పర్యావరణ హితం నేర్చుకున్నారు.ప్రకృతిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమన్నారు.ఈ చిన్నచిన్న ప్రయత్నాలే రేపటి పెద్ద మార్పుకు నాంది అవుతాయి" అని అన్నారు. ఈ సృజనాత్మక కార్యక్రమం ద్వారా పిల్లల్లో పర్యావరణ స్పృహ, భక్తి, సామాజిక బాధ్యత పెంపొందాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుల తయారీ

భీమారం, ప్రభాతవార్త:



మన్నెగూడెం గ్రామంలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా వారు స్వయంగా మట్టితో గణపతి విగ్రహాలు తయారు చేసి, పర్యావరణ పరిరక్షణలో ఒక అద్భుతమైన సందేశాన్ని అందించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు ఆనందానికి మాత్రమే కాదని, ప్రకృతి పరిరక్షణకు కూడా దారి చూపాలి" అన్న సత్యాన్ని పిల్లలు మట్టితో గణపతి చేసి నేర్చుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, అంజయ్య, రామన్, స్వప్న, శిరీష, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు

## యోగతో ఒత్తిడి మాయం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు మూడు రోజుల యోగ క్లాసులు ప్రారంభించారు.. యోగ ట్రైనర్



మంచాల కృష్ణ మాట్లాడుతూ యోగతో మానసిక ఒత్తిడి దూరమోతుందని, మనిషి లోని త్రిదోషాలు సమతుల్యామోతాయన్నారు. మనిషిలోని షడ్ చక్రాలు ఆక్టీవేట్ అవుతాయని, నిరంతరం యోగా ఆసనాలు వేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు ఉపన్యాకులు అనీష్, రాజు కృష్ణ నాగేశ్వరి, రాంబాబు రాజశేఖర్, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎం ఎస్బిఐ సమ్మతి పత్రాల అందజేత

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో ఎంపీడీవో రామకృష్ణ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం బ్యాంకు ఖాతా ఉన్న సమ్మతి పత్రాన్ని అందజేశారు. ప్రమాదాలు వచ్చినప్పుడు పీఎంఎస్బిఐ పథకం వినియోగించుకోవాలని ఉపాధి హామీ పథకం కూలీల నుండి పథకం యొక్క డిక్లరేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో డిఆర్డిఏ పీడీ రఘువరన్ గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ త్వరగా టెండర్ ప్రాసెస్ ను పూర్తి చేయాలని ఏఈ సాయి సుచరిత్ రావు ను ఆదేశించారు. గ్రామంలోని సామూహిక మరుగుదొడ్లు గ్రామపంచాయతీ ఆవరణలో పనులు ప్రారం



భించాలని, గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం కల్లూరు గ్రామంలో డ్రైనేజీ చివర ఇంకుడు గుంతను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, ఏపిఓ మమత, ధారసింగ్, సంబంధిత కార్యదర్శులు నవీన్, సరిత పాల్గొన్నారు.

## మాస్ట్రో కళాశాలలో టీనేజ్ ఛాలెంజెస్

### పవర్ ఆఫ్ గోల్ సెట్టింగ్ అను అంశం పై మోటివేషన్ క్లాస్



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాల లో చదువుతున్న 485 మంది ఇంటర్ ప్రథమ , ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు టీనేజ్ ఛాలెంజెస్ !! పవర్ ఆఫ్ గోల్ సెట్టింగ్ అను అంశం పై ప్రముఖ సైకాలజిస్ట్ అడిగా శ్రీనివాస్ చే మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులు టీనేజీలో అనేక సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొన్నపుడే , ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటికి అనుగుణంగా కష్టపడి చదివి , మంచి సమాజ నిర్మాణంలో పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజేష్, ఉపన్యాసక బృందం పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను తయారుచేసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త :




పిఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో సుమారు 150 మట్టి గణపతి ప్రతిమలు విద్యార్థిలు తయారు చేసారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగులతో పర్యావరణానికి ముప్పు ఉంటుందనీ పిల్లలకు అవగాహన కల్పించారు. విద్యార్థినీ విద్యార్థులచే కోరుట్ల పట్టణ వీధుల గుండా మట్టి విగ్రహాల ప్రచార ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమము ఈసిఓ !! యూత్ క్లబ్ ఎకో, యూత్ క్లబ్ ఆద్వర్యములో జరిగినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు , చావ్లా లక్ష్మీనారాయణ, నాగరాజు, గంగామోహన్, వేణు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబ సభ్యులకు రూ. 3 లక్షల ఎల్ఓసి మంజూరి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని 13వ వార్డుకు చెందిన గోడికే హర్ష అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో సంప్రదించి 3 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి, అందుకు సంబంధించిన ఎల్ఓసి మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బాధితుడి తండ్రి గోడికే రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కమలాపూర్, ప్రభాత వార్త:





ఉమ్మడి వరంగల్ జిల్లా యోగాసనాల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 నుంచి 14 సంవత్సరాలు, 14 నుంచి 18 సంవత్సరాలు రెండు కేటగిరీల జరిగిన యోగాసనా పోటీలలో టీజీ మోడల్ స్కూల్ కమలాపూర్ చెందిన ఎన్. సమన్విత్ టెన్త్ క్లాస్ ట్రెడిషనల్ యోగాసన, ఫార్వర్డ్ బిల్డింగ్ యోగాసనా రెండిటిలోని ప్రథమ స్థానంగా నిలిచాడు. అలాగే మరో కేటగిరీలో 10 నుంచి 14 ఇయర్స్ ట్విస్టింగ్ యోగాసనాల్లో వి. నాగతేజ సెవెంత్ క్లాస్ మూడవ బహుమతి సాధించాడు. యోగాలో నైపుణ్యం ప్రదర్శించి పథకాలు సాధించిన ఇద్దరు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత, ఉపాధ్యాయుల బృందము అభినందించారు. అలాగే విద్యార్థులకు యోగాలో శిక్షణ అందించిన విద్యార్థులు పథకాలు సాధించేలా శిక్షణ ఇచ్చిన పిఈటి రాజు ను ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థులు యోగ యొక్క ప్రాధాన్యతను గుర్తెరిగి వారు శారీరక మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. యోగాలో యువతకు, విద్య, ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం పరుచుకోవాలని తెలియజేశారు.

## ఘనంగా టిఎల్ఎం మేళ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో టిఎల్ఎం మేళ మంగళవారం ఘనంగా జరిగింది. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన సృజనాత్మక వస్తువులను మేళాలో ప్రదర్శించారు. వాటి గూర్చి వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సంటి గంగారాం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి లతోపాటు అధ్యాపకులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు మండల మండల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. మేళాలో ప్రదర్శించిన వాటిలో కొన్నింటినిజిల్లా స్థాయి ప్రదర్శన కు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి ఈ సందర్భంగా తెలిపారు.



# ఆగమ శాస్త్రం ప్రకారమే రాజన్న ఆలయ అభివృద్ధి

**- ప్రాధాన్యతతో ప్రధాన ఆలయ అభివృద్ధి పనులు**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- రాజన్న ఆలయ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

వేములవాడ, ప్రభాతవార్త:



ఆగమ శాస్త్రం ప్రకారమే రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడ ఆలయ ప్రాంగణం ఓపెన్ స్లాబ్ హాల్‌లో రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణను వివరిస్తూ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట రావు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్కిటెక్చర్ (వాస్తు శిల్పి) సూర్యనారాయణ మూర్తి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ప్రణాళికను భక్తులకు, ప్రముఖులకు పారదర్శకంగా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజులలో పెరిగే భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి ప్రణాళికలను డిజిపిఎస్ డ్రోన్ సర్వే ఆధారంగా తయారు చేశామని తెలిపారు. మహాశివరాత్రి, సమ్మక్క, సారలమ్మ జాతర వంటి సమయాల్లో పార్కింగ్ సమస్య ఉత్పన్నం కాకుండా జగిత్యాల రోడ్డు వైపు 20 ఎకరాలు ముందుగానే గుర్తించి పెట్టామని అన్నారు. రాజన్న ఆలయం ముందు రావి చెట్లు, నాగిరెడ్డి మండపం, దక్షిణామూర్తి, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, రాజగోపురం యథావిధిగా కొనసాగుతూ చుట్టూ మండపం నిర్మాణం ఉంటుందని తెలిపారు. కోటిలింగాల మండపం పూర్తి స్థాయిలో పునర్నిర్మిస్తామని , అక్కడ వీరభద్రుడు థావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఆలయ విస్తరణ 4.6 ఎకరాలలో ఉంటుందని, మాస్టర్ ప్లాన్ డెవలప్‌మెంట్ ఏరియా 33 ఎకరాల వరకు ఉంటుందని అన్నారు.వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి 110 కోట్లకు టెండర్లు పిలిచామని, వీటిలో ఆలయ విస్తరణకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడత కింద 76 కోట్లు, అన్నదాన సత్రం నిర్మాణానికి 35 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండవ విడత కింద 285 కోట్లు కేటాయించడం జరుగుతందని అన్నారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కైంకర్య సేవలు, ఏకాంత, ఇతర సేవలు యథావిధిగా, నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం ప్రణాళికను తెలియజేస్తూ ప్రజలకు ఉన్న సందేహాలు, అపోహలను తొలగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. సమావేశ అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట రావు, దేవాదాయ శాఖ సలహాదారు గోవింద్ హరి, ఆలయ ఇన్‌ఛార్జి ఈఓ రాధాబాయి, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, ప్రజలు, పురోహితులు ఉన్నారు.

## గంగపుత్ర సంఘం గణనాథునికి ఘన స్వాగతం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు భక్తులచే పూజలందుకోనున్న గణనాథునికి గంగపుత్ర సంఘం సభ్యులు,యూత్ సభ్యులు,మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. నేటి నుండి నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గంగ పుత్ర సంఘం కొరకు ప్రత్యేకంగా తయారు చేయించిన గణనాథునిడిని బ్యాండ్ మెలాలతో గంగ పుత్ర సంఘం సభ్యులు గొల్లపల్లి గ్రామ పంచాయతీ వద్ద నుండి బెస్తపల్లె గంగపుత్ర సంఘ భవనం వరకు మహిళలు మంగళ హారతులతో తరలిరగా యువతీయువకులు డాన్సులు చేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన లైట్ సెట్టింగ్‌తో ఘన స్వాగతం పలికారు.తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గంగపుత్ర సంఘం కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుంది

**-యూరియా కొరతపై నిరసనలు సెగ**

బుగ్గారం-ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ప్రధాన కుండలి వద్ద బిఆర్ఎస్ పార్టీఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు గాలి పెల్లి మహేష్ ఆధ్వర్యంలో రైతులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి రైతులకు యూరియా సకాలంలో అందక రైతులకు ఇబ్బందులు పడుతున్నారని రాస్తారోకో చేపట్టారు తెలంగాణ రైతన్నలు చాలీచాలని నీళ్లతో ఎలాగో కష్టపడి పొలం నాట్లు వేసుకున్న ఈ తరుణంలో యూరియా అందక పొలాలు విడిచి యూరియా దుకాణాల్లో పొద్దంతా ఉండి సొమ్మసిల్లి పోతున్నారు రైతన్నలు కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధానికి సిద్ధమై ఈ రోజు రోడ్డెక్కి పరిస్థితి వచ్చాయి బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పూర్తి మద్దతును తెలుపుదాం అన్నదాత వెంటే ఉందాం రైతును రాజును చేద్దాం అన్న మన కేసీఆర్ ఆచరణను కొనసాగిద్దాం. ఈశ్వర్ అన్న భాటన పయనిద్దాం...కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డివిరుస్తు యూరియా కొరత పెట్టి ,క్యూలైన్లలో నిలబెట్టి అవమానపరిస్తే ఊరుకునేదిలేదనీ,కలెక్టరెట్లను ముట్టడించడం జరుగుతుందని బుగ్గారం మండల బిఆర్ఎస్ పార్టీ ధ్వారా హెచ్చరిస్తున్నామన్నారు కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కట్ట రాజేందర్, మాజీ మండల అధ్యక్షులు సిర్నేని మల్లేశం, నాయకులు దాసర్థి పూర్ణచందర్, మూల శ్రీనివాస్ గౌడ్, ఎండి అబ్దుల్ రహమాన్, ఎండి అప్సర్, దొరగాండ్ల జగన్,కోలరాజు ఉరిమట్ల.బుచ్చన్న,ముంజల. కొమురెల్లి, బండారి.రాజయ్య,రాచమడుగు.సతీష్ రావు ,కొమ్మినేని .విజయ్,నన్నెపు. విజయలక్ష్మి మ్మ, సత్తన్న,చెటిపెల్లీ.ప్రభాకర్, సుద్దాల. శరత్ చందర్, పరమల్ల. కొమురయ్య,పొన్నం.శంకర్, కొల్లూరి మహేంధర్, తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకులనే పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- 500 మట్టి వినాయకులను పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త.



మట్టి వినాయకులనే పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దామని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడ పట్టణంలో 500 మట్టి విగ్రహాలను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్‌పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే జలాలు కాలుష్యమవుతాయని అన్నారు. అదే మట్టితో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే ఎలాంటి హానీ జరగదని తెలిపారు. అందుకే పర్యావరణ హితానికై ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించి, భక్తి శ్రద్ధలతో పూజించాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రేగుల మల్లికార్జున్, శేఖర్ తదితరులున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

చందుర్తి,ఆగస్టు 26: ప్రభాతవార్త:



ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి సూచించారు. మంగళవారం చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుతమైన వాతావరణంలో జరుపుకునేలా భద్రతను కట్టుదిటం చేయాలని సిబ్బందిని సూచించారు.గ్రామ పోలీస్ అధికారులు గ్రామాల్లో వినాయక మండపాలను తరచు సందర్శిస్తూ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు.నిర్వాహకులు పోలీస్ శాఖ అధికారులకు సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో పండుగను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పనిచేయాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పలు గ్రామాలలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పర్యటించారు. పర్యటనలో భాగంగా బీర్పూర్ మండలంలోని మద్దతుదారుల సమావేశంలో పాల్గొన్నరు. పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ మ్మ నరసింహ స్వామి వారి కళ్యాణ మండపంలో బీర్ పూర్ మండలంలోని కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల మద్దతుదారుల ముఖ్య సమావేశంలో పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేసారు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తున్నానని అందులో భాగంగా బీర్పూర్ మండల అభివృద్ధి కూడా కృషి చేస్తున్నానని తెలిపారు.స్తానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తల అందరిపైనా ఉంది అన్నారు.అధికార పార్టీకి మద్దతుగా ఉన్నపుడే అభివృద్ధి సాద్యం అని రోల్లవాగు ప్రాజెక్టు పూర్తి కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని,రాష్ట్రంలోనే ఉన్నత అధికారిణి పీసీసీఎఫ్ అధికారిని కోరగానే పరిశీలించారు అది తెలిపారు.కేంద్ర మంత్రులను సైతం రోజుల వరకు ప్రాజెక్టు విషయంలో కలవడం జరిగింది అని అన్నారు.మండలంలో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలందరికీ ఉపయోగపడే ల తుంగురు గ్రామంలో కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేసుకున్నాం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా పల్లె దావకానులు మంజూరు అయ్యాయాన్ని తెలిపారు. బీర్పూర్ మండలంలో ప్రజల సౌకర్యార్థం ఆయుష్మాన్ నాలుగు మందిర్లు త్వరలో ప్రారంభం చేస్తున్నట్టు తెలిపారు.ఉచిత బస్,కరెంట్,సన్న బియ్యం పంపిణీ చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.సీఎం సహాయ నిధి చెక్కులుతెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వములో 400 కోట్లు ఖర్చు చేస్తే,నేడు 1000 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు.మండలం లో ఇందిరా నగర్,గోండు గూడెం లను నూతన గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేయటం జరిగింది,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, నారపాక రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి రాజన్న, రాజగోపాల్ రావు, అక్కినపెల్లి సంపత్,గోనే రమణ రావు,చంద్ర శేఖర్ రావు,ముక్క వెంకటేష్ యాదవ్,మహేందర్ రావు, సీనియర్ నాయకులు ఆడేపు రవి,ఒగుల అజయ్, మండల మాజి ప్రజా ప్రతినిధులు, ప్యాక్స్ డైరెక్టర్లు,వార్డు స భ్యులు, సోషల్ మీడియా వారి యర్స్ ,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



# ఆత్మకూర్ ఇసుక రీచ్ రద్దుకై గ్రామస్తుల నిరసన





### -సుమారు నాలుగు గంటలు రీచ్‌కు వెళ్లే రహదారిపై బైటాయింపు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ పెద్ద వాగులో ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్ రద్దు చేసి,భూగర్భజలాలు రక్షి ంచాలని మంగళవారం గ్రామస్తులు పెద్దఎత్తున గ్రామంలో ఇసుక రీచ్ కు వెళ్లే రహదారిపై సుమారు నాలుగు గంటలపాటు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే..ఆత్మకూర్ పెద్దవాగు లో ఇసుక రీచ్ నుండి గత కొన్ని రోజులుగా కథలాపూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న సూరమ్మ ప్రాజెక్టు కోసం ప్రభుత్వ అనుమతితో ఇసుకను జేసీబీ ల సహాయంతో టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు.దీనికి గాను పెద్దవాగులో రీచ్ ఉన్న ప్రాంతానికి టిప్పర్లు వెళ్లే విధంగా వాగులో భారీ పైపులు వేసి రహదారి సైతం ఏర్పాటు చేసుకున్నారు.ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు,మహిళలు మాట్లాడుతూ.. మాగ్రామంలో వేసవి రాకముందే గత 2009 వ సంవత్సరం డిసెంబర్ నెల నుండి త్రాగు నీటి కష్టాల వలన ట్యాంకర్ ద్వారా డ్రమ్ములు ఇంటి ముందు పెట్టి నీటి సరఫరా చేసుకున్నామని,మా త్రాగు నీటి కష్టాలు తీవ్ర స్థాయిలో ఉండడమే కాకుండా వాగు పరివాహకం ప్రాంతం మొత్తం సాగు నీటి ఇబ్బందుల వలన రైతులు చాల నష్టపోతున్నారని తెలిపారు. వాగులో వాటర్ ఉంటేనే మా గ్రామం అన్ని విధాల త్రాగు,సాగు నీరుకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పేర్కొన్నారు.కానీ ప్రస్తుతం అసలే నీటి కష్టాలు ఉన్న ప్రాంతానికి ప్రభుత్వం నుండి ఇసుక రీచ్ ఏర్పాటు చేయడం వలన మా గ్రామములో ప్రజలు తీవ్ర ఆందోళనలతో ఉన్నారని,గత సంవత్సరం కాలం నుండి గ్రామ ప్రజలు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఇసుక రీచ్ ను రద్దు పరచాలని రెవిన్యూ డివిజినల్ అధికారి,తహసీల్దార్ లకు వినతిపత్రం సైతం ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే ఇసుక రీచ్ లో ఎక్కువ లోతు ఇసుక త్రవ్వుతున్నారని,అధికారులు తనిఖీలు చేయాలని కోరారు.కాగా నిరసన ప్రదర్శన చేస్తున్న విషయం తెలుసుకున్న ఆర్ఐ ఉమేష్ చేరుకుని..,గ్రామస్తులతో మాట్లాడి,మీ సమస్యను మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని..సమస్యను తహసీల్దార్ కు విన్నవిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## బీమా చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పొదుపు ఖాతా కలిగిన ఖాతాదారుడు పొడేటి సుదర్శన్ మరణించగా నామిని భార్య పోడేటి అనూష కు రెండు లక్షల రూపాయల పరిహారం చెక్కును మంగళవారం ఇబ్రహీంపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ గోపికృష్ణ అందజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 మంది మరణించగా వారి కుటుంబ సభ్యులైన నామినీలకు ప్రధానమంత్రి జనయోజన బీమా పథకం కింద ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేశామని, బ్యాంకు ఖాతాదారులందరూ విధిగా ప్రధానమంత్రి జనయోజన బీమా పథకంలో చేరాలని ఖాతాదారులందరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం శంకర్, సిసి సురేఖ, వివో ఏలు మహాదేవ్, త్రివేణి, మాధవి, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# రాజేశ్వర్‌రావు సేవలు మరవలేనివి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



రాజేశ్వర్ రావు సేవలు మరువలేని పట్టణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,మెట్పల్లి ఖాదీ గ్రామఉద్యోగ్ ప్రతిష్టన్ సంస్థ చైర్మన్ కల్వకుంట్ల రాజేశ్వర్ రావు వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం వారు మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగినప్పుడు మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలంలో ఎనో అభివృద్ధి కార్యక్రమాలు చేసరు. మెట్ పల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మినీ వాటర్ ట్యాంకులు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగులు వారు పతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం చేసరు. వారు ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేరు అని అన్నారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటలో రోగులకు పండ్లు, అన్నదాన కార్యక్రమని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మనల లింగా రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,ఎండి జాఫర్,తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్,రెండ్ల వెంకటేష్,ఎట్టెం మల్లేశ్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్ మజ్జు,సమీర్ సర్కార్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఇమ్రాన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మహ్మద్ ఇమ్రాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవ రాజు అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇమ్రాన్ ను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా ద్యావర సంజీవరాజున రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడుగా కోటగిరి దశరథంసాంస్కృతిక కార్యదర్శిగా గుండేటి రాజుఅక్కినపెల్లి వేణుగోపాల్ ఇ సి మెంబెర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌ను పరామర్శించిన మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి భర్త అడువాల లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా జగిత్యాల పట్టణంలోని మహావీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ లు ఉన్నారు. కాంగ్రెస్ నాయ కులు గిరి నాగభూషణం నిశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మట్టి వినాయకుని పూజించండి..పర్యావరణాన్ని కాపాడండి

### గుంటుక సదాశివ్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మట్టి వినాయకులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ పట్టణంలోని 20వ వార్డులో మంగళవారం గుంటుక సదాశివ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు 500 ల మట్టి వినాయకుల ప్రతిమలను ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలుస్తూ వినాయకుల ప్రతిమలను బహుమతిగా అందజేశారు ప్రతిమ తో పాటు వినాయక హారతి పత్రాన్ని కూడా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రసాయనాలతో కూడిన వినాయకులను వల్ల స్వచ్ఛమైన గాలి, నీరు కూడా కలిసిటమై మానవులకు వన్య వన్యప్రాణులకు హాని కలిగిస్తున్నాయని తెలుపుతూ ప్రతి ఇంట్లో మట్టి వినాయకుని పూజించి వినాయకుని ఆశీస్సులు పొందాలని వార్డు సభ్యులను, పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంటుక గౌతమ్, భోగ దత్తు, గుంటుక హనుమాన్లు ,భూలక్ష్మి,సంధ్య, విజయలక్ష్మి, రాణి, సుజాత, ఇంద్రలో ఉమేష్, రమేష్, నాగరాజు, ప్రభాకర్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చాలంటూ బీఆర్ఎస్ ధర్నా

### -రైతులకు సరిపడా యూరియా అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి హామీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

యూరియా కొరత తీవ్రంగా ఉండటంతో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు సరిపడా యూరియా బస్తాలు అందించాలని కోరుతూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద జగిత్యాల, ధర్మారం ప్రధాన రహదారిపై రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై రైతులతో ధర్నా చేపట్టడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి వ్యవసాయ అధికారులు వచ్చి యూరియా అందించే ఏర్పాటు చేస్తామని చెప్పిన వినకపోవడంతో జిల్లా వ్యవసాయ అధికారులు రావాల్సిందే అంటూ బి ఆర్ ఎస్ శ్రేణులు,రైతులు పట్టుబట్టారు.జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి సిహెచ్ ర్నాచందర్ ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడారు రెండు రోజుల్లో రైతులందరికీ సరిపడా యూరియా అందిస్తామని హామీ ఇవ్వటంతో ధర్నా విరమించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ రైతులు ఉదయం ఐదు గంటల నుండి సొసైటీ కేంద్రాల వద్ద బారులు తీరి క్యూలైన్లలో నిలబడుతున్నారని ఉదయం లేచింది మొదలు తిండి తిప్పలు మాని సహకార సంఘాల ముందు బారులు తీరినా బస్తా యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులన్నీ వదిలేసి యూరియా కోసం రేయి పగలు తేడా లేకుండా సొసైటీల ముందు బారులు తీరుతున్నారన్నారు. పంటలు వేసిన 20 రోజుల్లోపే ఎరువులు చల్లాలని ఆ తర్వాత వేసినప్పటికీ దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఇలాంటి దుస్థితి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్, నల్ల శ్యామ్, మాజీ ఎంపీటీసీలు ఓరగంటి అశోక్ రావు,గోసుకుల రాజన్న, గోలి లక్ష్మి గంగారెడ్డి, కొక్కుల భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగరెడ్డి,మాజీ ఉపసర్పంచ్లు మారం రాజశేఖర్ ,ఒడ్నాల అంజయ్య, ఎడమల మల్లారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ బోయపోతు గంగాధర్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్,యువత అధ్యక్షులు చెవుల రవీందర్,విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవారి చందు,మార్కెట్ డైరెక్టర్ కచ్చు కొమురయ్య,నాయకులు కనుకుంట్ల పెద్ద లింగారెడ్డి సామల వీరస్వామి, భోజనపు శ్రీనివాస్, కలకోట సత్యం,కూన రాజేందర్, జనుప వెంకటేష్, సల్లూరి శోభన్ గౌడ్,మహిళా రైతులు, రైతులు పాల్గొన్నారు

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

సిరిసిల్ల లో నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ
హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్,
వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ

*సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 26, ప్రభాతవార్తదేశానికే*

ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న



బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో

ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి

ఉత్పత్తిలో వెనుకబడిన వారు వేగం పెంచాలి
ండు షిఫ్ట్ లలో ఉత్పత్తి చేయాలి
త్వరలో ఆర్డర్ల బిల్లులు చెల్లిస్తాం

*సిరిసిల్ల, ఆగష్టు 26, ప్రభాతవార్తసిరిసిల్ల*

వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు



ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు.

## యూరియా కోసం రైతుల ధర్నా.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*



.తంగళ్ళపల్లి మండలం లోని సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారి పై యూరియా కోసం జిల్లెల్ల చుట్టు పక్కల గ్రామాల రైతులు రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.రైతులకు సరిపడా యూరియాను అందించాలంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రైతుల ధర్నాలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకోవద్దని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు కష్టాలు మొదలైనయు అని అన్నారు.ఇప్పటికైనా రైతులకు యూరియాను సరఫరా చేయాలి లేదంటే బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్ర ఆందోళనను చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మట్టి గణపతులను పూజించాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ కోరారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులచే మట్టి గణపతులను తయారు చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడంలోనే అసలైన భక్తి ఉందని, ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి పూజించాలని అన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చుని వివరించారు. మట్టి గణపతి విగ్రహాలు తయారుచేసి ప్రదర్శించిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు ముద్దు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండల కేంద్రములో ఉన్న వాణీనికేతన్ పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులతో మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతి విగ్రహాలను బస్టాండ్ ప్రాంతంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలను వినియోగించడం శ్రేయస్కరం కాదన్నారు.విగ్రహాలను నిమజ్జనం చేసిన చెరువులోని నీటిని తాగడం వల్ల పశుపక్షాదులు అనారోగ్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్,రాజు,రమేష్, తిరుపతి,రాజు,శోభ,కళ్యాణి, సునంద,మహాలక్ష్మి ్మ,రేణుక, సునీత,రేఖ,లావణ్య,సుమంగళి,జలజ,మోనిక,రేణుక, శాంత,పద్మ,స్వాతి, షమీమాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

*రామన్నపేట, ఆగష్టు 26 ప్రభాతవార్తా*

మన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయ అవరణంలో యజ్ఞ ఫౌండేషన్ అధ్వర్యంలో మం గళవారం 108 మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహశీల్దార్ సి.లాల్ బహుదూర్ చేతుల మీదుగా ప్రారంభించి, పంపిణీ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచి పర్యావరణం కాపాడటంలో తమవంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టినా వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సంస్థ అధ్యక్షులు పాలెం వెంకటేష్ అధ్వర్యంలో వారి ప్రతినిధులు మహేందర్ కుమార్, హరినాథ్, ఉదయ్ కిరణ్ , సాయి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.




## మహనీయుల ఆశయాలను ముందు తరాలకు తెలిసేలా చూడాలి

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్తమహనీయుల*

ఆశయాలను ముందు తరాలకు తెలిసేలా చూడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి పూలె విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లోముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కల రాము తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయ పాఠశాల ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

శుభోదయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి,సిరిసిల్ల లో ముందస్తుగా వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదాం అని ఉద్దేశంతో మట్టి వినాయకులను పంపిణీ చేయటం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర సహాయ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఇల్లంతకుంట మండల కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహణానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ నిరసనలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలపోచయ్య,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్,విజయ్, జెట్టి మల్లేశం,కరుణాకర్ రెడ్డి, కాసుపాక రమేష్,నగేష్, ముజాఫర్,ఆంజనేయులు, కళ్యాణి పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరిగేలా చూడాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మండలంలో తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరిగేలా ఆయా గ్రామాల సిబ్బంది చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి కోరారు. మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గణేష్ ఉత్సవాలు సందర్భంగా!! పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలిష్ మరియు ఇతర శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.!! గణేష్ ఉత్సవాలు ప్రశ్నించుకొని ఆయా గ్రామాల్లో తీసుకోవలసిన ఏర్పాట్లపై పంచాయతీ పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో!! ఎంపీడీవో అనుముల రాజేందర్, ఎస్సై అనిల్ కుమార్, ఎంపీ ఓ సుధాకర్, హౌసింగ్ ఏఈ భవ్య తోపాటు మండలానికి చెందిన ఆయా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల అవసరాల మేరకు యూరియా సరఫరారైతులు అధైర్య పడవద్దు





■నిరంతరం యూరియా సరఫరా చేస్తాం

■మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

యూరియా సరఫరా రైతులకు సరిపడ అందించడం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సినఅవసరం లేదని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు. జగిత్యాల జిల్లాలోని కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి , డి ఏ ఓ, డి సి ఓ, మండల వ్యవసాయ అదికారులు, ప్యాక్స్ సీఈఓలతో మంగళవారం సమీక్ష సమావేశం మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమర్ నిర్వహించగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందన్నారు.జగిత్యాల జిల్లాలో మొత్తం 20 మండలాలు, 51 ప్యాక్స్ ల (మొత్తం 97 అవుట్లెట్లు) ద్వారా రైతులకు ఎరువులు అందజేస్తున్నామన్నారు. సొసైటీలకుమొత్తం సరఫరాలో 63 శాతం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఇప్పటి వరకు పంపిణి చేసామని లక్ష్మణ్కుమార్ వివరించారు.2024 ఆగస్టు వరకు 13,942 మెట్రిక్ టన్నులు (3,09,822 సందులు), లబ్ధిపొందిన రైతులు 98,806,2025 ఆగస్టు 26 వరకు 16,049 మెట్రిక్ టన్నులు (3,56,645 సంచులు), లబ్ధిపొందిన రైతులు 1,27,694 మంది కాగాజిల్లాలో యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతోందన్నారు.గత సంవత్సరంతో పోలిస్తే రైతుల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ మంత్రి తెలిపారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్యాక్స్ , ప్రైవేట్ అవుట్ లెట్ల ద్వారా సమృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. భాస్కర్, డి సి ఓ మనోజ్ కుమార్, సంబంధిత మండల వ్యవసాయ అది కారులు , ప్యాక్స్ సీఈఓ లు పాల్గొన్నారు.

# జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన ఎస్పీ

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం రోజున జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్స్ ను పరిసరాలను తనిఖీ చేసి సర్కిల్ ఆఫీస్ ఆవరణలో మొక్కను నాటారు అనంతరం సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ క్రైం రికార్డు ప్రాపర్టీ రిజిస్టర్ పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించి సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సీఐ సుధాకర్ కి సూచించారు తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారుఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్ డిసిఆర్బి





ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ ఎస్సై లు సధాకర్ సుధీర్ రావు గీత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తా

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సారంగాపూర్ ప్రభాత వార్త:**

నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుసారంగాపూర్ మండల కేంద్ర కమ్యూనిటీ హాల్ లో మంగళవారం , మండల మద్దతుదారుల ముఖ్య సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారుస్తానిక సంస్థలలో పార్టీ నీ గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అధికార పార్టీకి మద్దతుగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యంన్నారు రోల్లవాగు పూర్తి కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని,రాష్ట్రంలోనే ఉన్నత అధికారిణి పీసీసీఫ్ గారిని కోరగానే పరిశీలించారన్నారు.కేంద్ర మంత్రులను సైతం కలవడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు.అయ్యాయి అని అన్నారు.జగిత్యాల కు 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగింద న్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు2 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.జగిత్యాల నియోజకవర్గానికి అత్యధికంగా ఈజీఎస్ నిధులు వచ్చాయిని అన్నారు అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారుదశాబ్ద కాలం తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరు తో సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యం. అని అన్నారు ఉచిత బస్,కరెంట్,సన్న బియ్యం పంపిణీ చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.సీఎం సహాయ నిధి చెక్కులుతెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వములో 400 కోట్లు ఖర్చు చేస్తే,నేడు 1000 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు. జరిగింది,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం జగిత్యాల చల్గల్ వద్ద 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు చేయటం జరిగిందన్నారు.సారంగాపూర్ మండలంలో అన్ని వేళలలో అండగా ఉన్నానని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ లు నరసింహ రెడ్డి, మల్లారెడ్డి,నాయకులు రాజేందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి,సురేందర్,సుఫీన్,రాజగోపాల్, రాజన్న, రవీందర్ రెడ్డి,సుధాకర్ రావు,డిల్లీ రామారావు,లావణ్య గంగాధర్,శ్రీనివాస్ రావు,నరేందర్,మండల,గ్రామాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## జిల్లా విద్యాధికారి రాముకి తపస్ అభినందనలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా విద్యాధికారి కే.రాము ఇటీవల స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా అవార్డు పొందినందుకు జిల్లా లో మంగళవారం జరిగిన స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లను ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా నిర్వహించ్చినదులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించి అభినందనలు ధన్యవాదములు తెలియపరచి శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి కె .రాము జిల్లా విద్యాధికారి గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి చక్కటి సమన్వయంతో పనిచేస్తున్నారని జిల్లాలో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతున్నారు అన్నారు. భవిష్యత్తులోనూ రాష్ట్రం లో జిల్లాను ప్రభుత్వ విద్యాశాఖలో ముందు ఉంచుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు రాష్ట్ర సహాధ్యక్షుడు ఐల్నేని నరేందర్రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్ జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి రామక్రిష్ణ నాగమల్ల రమేష్ దేవరకొండ శ్రీనివాస్ ప్రదీప్ మల్హర్ రావు.. చంద్ర శేఖర్.. రాజేశ్వర్ ..శ్రీనివాస్ రావు.. తిరుమల రెడ్డి.. గంగారెడ్డి ..కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయ లోపంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**బీర్‌పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పర్యటించి పలువురు కార్యకర్తలు మండల కేంద్రంలో మంచినీటి సమస్య ఉంది అని స్థానిక ప్రజలు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆ ప్రాంతాన్ని కార్యకర్తలతో కలిసి పరిశీలించారుగత కొద్ది రోజులుగా ఆ ప్రాం తంలో సరిగా నీరు రావటం లేదని స్థానికులు తెలపడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు.అధికారులు వెంటనే ప్రాంతానికి చేరుకొని జీవన్ రెడ్డి తో పాటు ఆ ప్రాంతాన్ని పర్యటించారువెంటనే పాడైపోయిన మోటార్ రీప్లేస్ చేస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు.జీవన్‌రెడ్డి అధికారులను రేపు వినాయక చవితి ఉంది నీరు రాకపోతే ఎలా అని అధికారులను ప్రశ్నించడంతో వెంటనే అధికారులు ట్యాంకర్ తో నీరు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గుడిసె జితేందర్ యాదవ్, రమేష్, లక్ష్మణ రావు, కాంగ్రెస్ పార్టీ స్థానికపూర్ మండల అధ్యక్షులు ,మండల ఉపాధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగధర్, యువజన నాయకులు మల్లారెడ్డి, చెట్ల శేఖర్ , బర్ల లక్ష్మీనారాయణ మరియు యువజన నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట.విద్యార్థులు పట్టుదల ఉంటే సక్సెస్ అవుతారు

**మోడీ గిఫ్ట్, విద్యార్థులకు సైకిళ్ల అందజేత**
**కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్**

**మానకొండూర్ ప్రభాతవార్త:**

మోదీ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం పెద్ద పేట వేస్తుందని కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రం లోని బాలుర ప్రభుత్వ హైస్కూల్లో మోదీ గిఫ్ట్ పేరుతో పదవతరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పాల్గొన్ని మాట్లాడుతూ నాకు ఓట్లేసింది ఓటర్లే కానీ నాకు ఓటేయించింది మాత్రం మీరే అంటూ నన్ను గెలిపించిన విద్యార్థులకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా అని తెలిపారు. పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేపడితేడ్రాపవుట్స్ తగ్గిపోతోందన్నారు .త్వరలోనే 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయాలని యోచిస్తున్నాఅని తెలిపారు. నేను పేద కుటుంబం నుండే వచ్చానని పేదల కష్టాలు తెలిసిన నేను ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారని. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్తోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ద్రుష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినట్లు తెలిపారు. సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్,చొప్పదండి,సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయిందన్నారు . రాష్ట్రంలో కరీంనగర్లో చేపడుతున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమంపై



దేశంలో చర్చగా మారిందన్నారు. విద్యార్థులంతా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని కోసం కష్టపడాలి. నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజా



ప్రతినిధిగా కొనసాగుతున్నా. రెండు సార్లు ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన. ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్నా. మీరంతా కష్టపడండి. తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి. తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ౹అని తెలిపారు.



ఎంపీగా ఉన్నంత కాలం మోడీ గిఫ్ట్ గా విద్యార్థులకు సైకిళ్ల, వారికి అవసరమయ్యే ప్రతి వస్తువులను పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు. బండి సంజయ్ అన్న మాది నిరుపేద కుటుంబం మా తండ్రి తాగుడు బానిసైండు అమ్మ కూలి పని చేస్తుంది మాలాంటి పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఈ మిర్చి మీ రుణం తీర్చుకోవాలి అంటూ బండి సంజయ్ ఎదుట తాడికల్ గ్రామానికి చెందిన విద్యార్థిని అర్చన ఆనందం వ్యక్తం చేసింది. మోడీ గిఫ్ట్ గా సైకిల్ పంపిణీ చేయడంతో విద్యార్థులు ఆనందంతో మురిసి పోయారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కందిరాజి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, డీఈవో చైతన్య జైని,ఏసీపి విజయ్‌కుమార్,తాసిల్దార్ విజయకుమార్,ఎంపీడీవో వరలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్ రమేష్, ఎంఈఓ మధుసూదనాచారి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు జగదీశ్వర చారి, గాజుల స్వప్న, ప్రవీణ్ ,బిజెపి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బియ్యపు గింజలు పప్పు దాన్యాల తో వినాయక ప్రతిమ ల తయారీ


**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల లో వినాయక చవితి పండగను పురస్కరించుకొని బియ్యపు గింజలు పప్పు ధాన్యాలు ఆకులు పండ్లు కూరగాయలతో మా పాఠశాల కు చెందిన విద్యార్థులు సహజసిద్ధ మైన వినాయక ప్రతిమలను తయారు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్.వి.సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ కాలుష్య ర హితంగా ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా వినాయక ప్రతిమలు తయారు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పి. సరిత ఉపాధ్యాయులు నాగమణి జయలక్ష్మి విజయలక్ష్మి సిబ్బంది తదితరులు అభినందించారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం ఇటీవల మృతి చెందాడు. మంగళవారం కరీంనగర్ వాల్మీకి నగర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి నీ, వారి కుటుంబ సభ్య లను మానకొండూరు మండలం మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు . ఈ కార్యక్రమంలో గొప్పు రవీందర్ రెడ్డి, దేవ సతీష్ రెడ్డి, బోట్ల కిషన్, బెడద ప్రభా కర్, బొల్ల మురళీధర్, ప్రేమ్ కుమార్, రామిడి తిరుపతి, గోశెట్టి సత్యం, అనంతరెడ్డి, వాల అంజిత్ రావు, తాళ్లపల్లి సంపత్ గౌడ్, నందగిరి రమేష్ పాల్గొన్నారు.

## బడా బండ... అబ్బో పడితే ప్రాణం పోవుడే

**కనీస రక్షణ నిబంధనల పట్టింపు ఏది ?**

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలం లో గ్రానేట్ బండ రాళ్ళను మోసుకెళ్లే లారీలు ప్రజల ప్రాణాలతో నిత్య చలగాటం ఆడుతున్నాయి. ఒకటి కాదు మండలం లో గ్రానేట్ క్వారీలు బాగానే వెలిశాయి. రోజుకు పదుల సంఖ్యలో వేళా పాళా లేకుండా జనంలో నుండే అత్యంత ప్రమాదకరంగా, ఎటువంటి నిబంధనలు పాటించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పై చిత్రం లో చూడండి, ఒకే వైపు వంగి ఉన్న గ్రానేట్ రాయిని చూస్తే ప్రాణం జల్లుమంటుంది. ఎప్పుడు మీద పడుతుందో, ఎవరి మీద పడుతుందో అని. అదే విధంగా లారీలో అట్టి రాయిని తీసుకువెళ్లే క్రమంలో ప్రమాదం జరిగితే బాద్యులు ఎవరు? అని చిగురుమామిడి మండల ప్రజలు ప్రభాత వార్త ద్వారా ప్రశ్నిస్తున్నారు.

## మండలంలోని సొసైటీ సీఈవో నలుగురి బదిలీ

**మానకొండూరు ,ప్రభాతవార్త:**

మానకొండూర్,ఊటూర్, దేవంపల్లి, గట్టుదుద్దనపల్లి సహకార సంఘాల కార్యదర్శిలు (సీఈవో ) లను ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా అధికారులు మంగళవారం బదిలీ చేపట్టి ఉత్తర్వులు జారీ చేశారు.మానకొండూరు సొసైటీ సీఈవో లక్ష్మారెడ్డిని ఊటూరు సంఘం సీఈవోగా, ఇక్కడ పనిచేసిన సీఈవో రవీందర్ ను హుజరాబాద్ తుమ్మనపల్లికి బదిలీపై వెళ్ళనున్నారు. దేవంపల్లి సీఈవో మల్లికార్జున్ రెడ్డినీ గట్టుదుద్దనపల్లి సీఈవోగా బదిలీ చేశారు. సైదాపూర్ మండలం వెన్నంపల్లి సీఈవో మల్లారెడ్డి దేవంపల్లి సీఈఓ గా , హుస్నాబాద్ కట్కూర్ నుండి మానకొండూరు సీఈఓ గా మధుసూదన్ బదిలీపై రానున్నారు. సహకార సంఘంలో సుమారు 13 సంవత్సరాల తర్వాత సీఈఓ ల బదిలను ప్రభుత్వం ఎట్టకేలకు బదిలీ చేపట్టారు.

# కరీంనగర్ వార్త

## కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



తిమ్మాపూర్ మండలం కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మట్టి గణపతి లను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ప్రారంభించారు. గణపతి విగ్రహాలతోలతోపాటు పూజా సామాగ్రిని అందజేశారు. ఇంటి వద్ద నిమజ్జనం చేసుకొని నీళ్ల పోస్తే వారం తర్వాత కృష్ణ తులసి, రామ తులసి మొక్కలు వస్తాయని దేవేందర్ రెడ్డి చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు గ్రామస్తులకు అవగాహన కాలిగాలని ఉద్దేశంతో పాటు భక్తి పెంపొందించాలని ఉద్దేశంతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ స్ఫూర్తితో పంపిణీ చేసినట్లు దేవేందర్ రెడ్డి తెలిపారు. భక్తులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, నాయకులు పాశం అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, నాయిని వెంకటరెడ్డి, వేల్పుల మల్లయ్య, గడ్డి రమేష్, కరివేద జనార్ధన్ రెడ్డి, పోతరాజు దేవేందర్, ఎడ్ల అంజిరెడ్డి, కొండ్రరాజు, గాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లిని పరామర్శించిన కేంద్ర సహాయ మంత్రి బండి

**తిమ్మాపూర్/మానకొండూర్,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. వారం రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా మంగళవారం కరీంనగర్ లోని వాల్మీకి నగర్ లోగల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదేశం మృతికి గల కారణాల గురించి ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేశం కుటుంబ సభ్యులకు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని పరామర్శించిన వారిలో బండి సంజయ్ తో పాటు ఆ పార్టీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ పెద్దపల్లి జిల్లాశాఖ అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్ ఉన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి కూడా ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించారు.

# వైద్య, ఆరోగ్య శిబిరాలు నిర్వహించిన ప్రభుత్వ వైద్య అధికారులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ వైద్యాధికారులు మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం నగరం, జగ్గయ్యపల్లి గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించారు. కోరపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ హిమ బిందు ఆధ్వర్యంలో కాలనీలోని వృద్ధులకు, సుమారు 50 మందికి పైగా కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా జమ్మికుంట మండలంలోని నగరం గ్రామంలో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, 48 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరిగింది. అదే విధంగా ఆర్డీటీ కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు చేయడం జరిగింది. అదే విధంగా జగ్గయ్యపల్లి గ్రామంలో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 57 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. 11 మందికి ఆర్డీటీ కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ, జాండిస్ పరీక్షలు చేయడం జరిగింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ చందన ఆధ్వర్యంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలలో




భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 94 మందికి చిన్న చిన్న దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. అసంక్రమిత వ్యాధులు రక్త పోటు, మధు మేహం వ్యాధులు ఉన్న వారిని గుర్తించి, పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ జాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ సదానందం, అరుణ కుసుమకుమారి, దేవేందర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం, ఐసిటిసి కౌన్సిలర్ మహిపాల్, ఏఎన్ఎం లు శ్యామల, రమ, సరళ, మంజుల, రజిత, రమాదేవి, ఆశా కార్యకర్తలు కల్లెపల్లి సంధ్య, రాజేశ్వరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## మట్టి వినాయకులను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం...

-- అలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణ సాగర్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయ కులను పూజించాలని అలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్, ప్రముఖ సామాజికవేత్త గాదె గుణ సాగర్ పిలుపు నిచ్చారు. ఈ నెల 27న బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించు కునేందుకు భక్తులు అన్ని ఏర్పాట్లు చేసు కుంటున్నారని అన్నారు. ఒకరిని మించి



ఒకరు పోటీపడి ఇట్టే ఆకర్షించే రంగురంగుల వినాయక ప్రతిమలను ప్రతిష్టించడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాకుండా సహజ సిద్ధంగా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ప్రతిష్టించి పూజించితే పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని కోరారు. వినాయక నిమజ్జనం సమయంలో మట్టి విగ్రహాలు త్వరగా నీటిలో కరిగిపోతాయని తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి, మిలాద్ ఉన్ నబీ పండుగలు జరుపుకోవాలి

-- జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ అన్నారు. సందర్భంగా జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి, మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా మత పెద్దల తో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ప్రతి మతాన్ని గౌరవిస్తూ శాంతియుత వాతావరణం లో పండగలు జరుపుకోవాలని సూచించారు. అలాగే వినాయక నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు నిమజ్జన సమయంలో తీసుకువాల్సిన జాగ్రత్తలను వివరించి మండపాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పండగ జరుపుకోవాలని తెలిపారు. ఇల్లందకుంట మండలంలో గల డీజే సౌండ్స్ ఆపరేటర్స్ ని పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఎలాంటి డీజే సౌండ్స్ ఏర్పాటు చేయకూడదని సూచించారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపి వారిని ముందస్తు చర్యలో భాగంగా బైండ్ ఓవర్ చేశారు.

## జమ్మికుంటలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి, నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ లో జనహిత పాదయాత్రలో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని అనడం తన అవివేకానికి నిదర్శనం అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కూడా దొంగ ఓట్ల ద్వారానే వచ్చిందో మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని అన్నారు. ఆయన కరీంనగర్ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కైలాసకోటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్ధి అఖిల్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, ముకుంద సుధాకర్, అప్పాల రవిందర్, రామస్వామి, ఉడుగుల మహేందర్, గట్టు రాకేశ్, ఆకుల పోచయ్య, శంకర్, సిరియాల విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టూడెంట్ ఫర్ డెవలప్ మెంట్ (ఎస్ఎఫ్డి) ఆధ్వర్యంలో మంగళవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయకులను తయారు చేసి ఉచితంగా పంపిణీ జరిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్డి స్టేట్ కో కన్వీనర్ సందీప్ మాట్లాడుతూ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకూడదని, మట్టి విగ్రహాలు మాత్రమే వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్డి కో కన్వీనర్ రావణవేణి రోహిత్, నేతాజీ, కార్యదర్శి కొయ్యాల అంజి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్, సంయుక్త కార్యదర్శులు కిరణ్, అభి, వినయ్, ఉపాధ్యక్షులు బన్ని, రంజిత్, దేవేందర్, శ్రీకాంత్, చిన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

### -- గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా మట్టి విగ్రహాల పంపిణీ...

రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలో సీడ్ గణపతులను



హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్ లు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సాంప్రదాయం ప్రకారం గణేశుని పూజించడం ధర్మమని, పర్యావరణానికి దెబ్బ తగలకుండా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించడం ప్రయోజనకరమని అన్నారు. గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా అందరూ సీడ్ గణపతి లనే ప్రతిష్టించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లెపు మోహన్ రావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాజెక్ట్ పునర్ నిర్మాణానికి తహశీల్దార్ కు వినతి పత్రం

**వీణవంక, ప్రభాత వార్త:**
శంకరపట్నం సరిహద్దులో గల కల్వల ప్రాజెక్ట్ పునర్ నిర్మాణానికి వీణవంక మండల కేంద్రంలో మంగళవారం మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యములో బిజెపి నేతలు మండల



కేంద్రంలోని బస్ స్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి తహశీల్దార్ జోగినపల్లి అనుపమ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం ప్రాజెక్ట్ కు గండిపడగా నిర్మాణం చేయని పరిస్థితుల్లో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. గ్రామానికి గత ప్రభుత్వం వలె ఈ ప్రభుత్వం పట్టించుకోకుంటే బిజెపి ఆధ్వర్యములో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నర్సింహ రాజు, నేతలు రామిడి ఆదిరెడ్డి, లింగా రెడ్డి, మారముల్ల కొమురయ్య, వీర స్వామి, దాసారపు రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు

-- కమిషనర్ సమ్మయ్య

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** వినాయక మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరు తుందని, పర్యావరణాన్ని కాపాడడం మన ధర్మం అని హుజురాబాద్ మున్సిపల్



కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన రంగురంగుల విగ్రహాలు చూపుకు బాగున్నప్పటికి పర్యావరణానికి వాటి వల్ల నష్టం కలుగుతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని అన్నారు. మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణానికి కూడా మేలు చేసిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, పూజారి భాస్కర శర్మ, సానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్, సాయి, వినయ్, రాజు, రమేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారమే మండపాలు ఏర్పాటు చేసుకోవాలి...

**వీణవంక, ప్రభాత వార్త:** గణపతి మండపాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వాహకులు నిర్వహించుకోవాలని ఎంపిడిఓ మెరుగు శ్రీధర్, రూరల్ సిఐ లక్ష్మి నారాయణ లు అన్నారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఎస్ఐ ఆవుల తిరుపతి అధ్యక్షతన మండల నిర్వాహకులతో పోలీస్, ఎంపిడిఓ లు సమావేశమయ్యారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని, మండపాల ఏర్పాటుతో పాటు గణేష్ ని నిమజ్జనం వరకు అధికారులు, నిర్వాహకులకు పై సూచనలను కొనసాగించుకోవాలని అవగాహన కల్పించారు.

# పెద్దపల్లి వార్త

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో మంగళవారం ప్రభుత్వం తరపున 18 మంది లబ్దిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొని అర్హులైన లబ్దిదారులకు ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని,అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని,విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని,సిమెంట్,స్టీల్ ధరలు తగ్గించేల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బేస్మెంట్,ఇతర దశలు పూర్తి కాగానే



గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని,వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఇంకా అర్హత ఉండి ఇళ్లురాని వారు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండోచైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, గండు సంజీవ్, ఎంపీడీవోపద్మజ,పెద్దిరెడ్డి కృష్ణ రెడ్డి,కొమ్ము రాజేశం,అడిచర్ల రాజేశం,పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సిపెల్లి అశోక్,దండే వెంకటేశం,నాడెం నారాయణ,గన్ను రాజిరెడ్డి,గోసుకుల రాజేంద్ర ప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చేరేలా ప్రోత్సహించండి

నగర ఇన్ఛార్జి కమిషనర్ జె.అరుణ శ్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభించే సాంకేతిక కోర్సు లను ఉచితంగా అందిస్తున్న రామగుండం అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ లో విద్యార్థులు చేరేలా ప్రోత్సహించాలని మెప్మా ఆర్పిలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసి) జె. అరుణ శ్రీ కోరారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం వయోజన విద్యా శాఖ, మెప్మా ఆధ్వర్యంలో నవ భారత్ సాక్షరతా కార్యక్రమంఉల్లాస్లో భాగంగా మండలస్థాయి శిక్షణా కార్యక్రమం, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ అందిస్తున్న కోర్సులపై అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఐటిఐలను ప్రభుత్వం ఆధునీకరించి డిమాండ్లో ఉన్న కోర్సులను ప్రవేశపెట్టి నైపుణ్యం పెంపొందించి ప్లేస్ మెంట్ కూడా ఇప్పించే అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లుగా తీర్చిదిద్దిందని అన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా స్వశక్తి మహిళా కుటుంబాలకు ఆర్పిలు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే 15 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దల కోసం ప్రాథమిక జాతీయ అక్షరాస్యత కార్యక్రమం ఉల్లాస్ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ గురించి కూడా అవగాహన కల్పించాలని అన్నారు. చదువు మధ్యలో వదిలేసిన వారికి ఓపెన్ టెన్త్ , ఓపెన్ ఇంటర్ అవకాశాల గురించి వివరించి చెప్పాలని అన్నారు. రామగుండం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్, లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ కె.ప్రసాద్, రామగుండం మండల విద్యాధికారి మాట్లాడారు. ఈ సందర్భంగా వయోజన విద్యా శాఖ అభ్యాసకుల కోసం రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ శిక్షణాధికారి విద్యా సాగర్ రెడ్డి, మెప్మా టిఎంసి మోనిక, సిఒలు , మెప్మా ఆర్పిలతోపాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగం సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విద్యా రంగం సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తోందని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. ఎబివిపి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. ప్రైవేటు కళాశాలల్లో ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలుచేస్తూ కళాశాలలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతు న్నాయ ని అన్నారు. డిగ్రీ పూర్తయిన తరువాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయని అన్నారు. వెంటనే విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ అధికార పార్టీ ప్రజాప్రతి నిధులను, నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు అరవింద్,విగ్నేష్,అభి, దేవా, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ల కౌన్సెలింగ్

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్కాలనీలోని సిఇఆర్ క్లబ్లో గ్రూప్ 2 ఎంఎల్పి ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని వారికి, ఛేంజ్ ఆఫ్ వారికి క్వార్టర్ కౌన్సెలింగ్ను మంగళవారం నిర్వహించారు.ఈ కౌన్సెలింగ్లో 965 క్వార్టర్లకు గాను 76 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సెలింగ్కి 32 మంది హాజర య్యారు.అందులో 16 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, డిజిఎం (పర్సనెల్) పి. అరవింద్ రావు, ఎఐటియుసి బ్రాంచ్ జిగురు రవీందర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇన్చార్జ్ క్లర్క్ మమత, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి తదితరులున్నారు.

## బియ్యం, నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని రమేష్ నగర్లకు చెందిన ఖాసీం అనే నిరుపేద కుటుంబానికి అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గివ్ ఏ స్మైల్లో భాగంగా సంస్థ నిర్వాహకులు నాగరాజు దాత అందె ప్రశాంత్ సహకారంతో 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను మంగళవారం అందజేశారు. ఈ నెల నుంచి ప్రతి నెల ఈ కుటుంబానికి అమ్మ పరివార్ సంస్థ పక్షాన నిత్యవసర సరుకులు అందజేస్తామని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, ప్రతినిధులు అమ్మ రాజు, మసూద్, రవి, కరణ్ తదితరులున్నారు.

## మట్టి విగ్రహాలనే పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మట్టి విగ్రహాలనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని జెండా చౌరస్తా వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను మంగళ వారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని,మట్టి వినాయకులను చెరువులో నిమజ్జనం చేసినప్పుడు త్వరగా కరిగిపోతాయని,వాటి వల్ల చెరువులో ఉండే జీవరాశు లకు ఎలాంటి హాని కలగకుండా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు,మెప్మా ఆర్పీలు,మున్సిపల్సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా యువజన నాయకులు మెలు గూరి మహేష్ ఆధ్వర్యంలో 57వ డివిజన్ కాకతీయ నగర్లో మట్టి వినాయ కుల ప్రతిమలను మంగళవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ మేకల శ్రీధర్ యాదవ్ హాజరై మట్టి వినాయకులను అందజేశారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి నాగరాజు, కుమ్మరి నాగార్జున నేత, చంద్రశేఖర్ ఆజాద్, తాడిశెట్టి ప్రవీణ్, అక్షయ్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## మట్టి వినాయకులనే పూజిద్దాం

కృష్ణవేణి డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పర్యావరణానికి ఎలాంటి హానీ చేయని మట్టి వినాయకులనే పూజిద్దామని కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని గోదావరిఖని మార్కండేయకాలనీలోని విద్యార్థుల చే అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే నీటిని సులువగా కరిగిపోతాయని, ఎలాంటి కాలుష్యం జరగదని అన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయకులను ప్రతిష్టించాలని కోరారు. ఓ విద్యార్థి గణేషుని వేషాధారణతో ఆకట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోషకులు, విద్యార్థులున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన ఇంటర్ ప్రత్యేక అధికారి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డ్ ప్రత్యేక అధికారి బి.రమణా రావు సందర్శించారు.విద్యార్థులు అధ్యాపకులతో సమావేశమై తరగతుల నిర్వహణ నీట్ క్లాసుల గురించి తగిన సూచనలు చేశారు.విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో కళాశాలకు పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.విశ్వప్రసాద్,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలి

### ఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** గణేష్ మండపాల నిర్వాహకులు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించు కోవాలని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు పిలుపునిచ్చారు ఈ మేరకుచొప్పదండి మండల కేంద్రంలో ,గ్రామాలలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా ఎటువంటి ప్రమాదాలు,ఆవాంచనీయ సంఘటనలు,తప్పిదాలు శాంతిభద్రతల కు భంగం కలగకుండా చొప్పదండి మండల పోలీసు శాఖ , రెవెన్యూ విభాగం, ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖ , మండల పంచాయతీ రాజ్ శాఖ ,విద్యుత్ శాఖ అధికారులు వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గణపతి ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం ,సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశం లో వివిధ శాఖల అధికారులు, మాట్లాడుతూ తీయవలసిన జాగ్రత్తలు,పాటించవలసిన నియమాల గురించి తెలిపారు కల్పించాల్సిన సౌకార్యాల గురించి గణేష్ ఉత్సవ నిర్వాహకుల ద్వార సలహాలు, సుచనలు అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల విషయం లో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు,ప్రమదాలు జరగకుండా చొప్పదండి ఎస్ఐ నరేష్‌రెడ్డి గణపతి ఉత్సవ నిర్వాహకులకు సూచనలు ,సలహాలు ఇచ్చారు.వాటిలో గణపతి విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తు వెల్లలని లేకుంటే ప్రమాదాలు జరుగుతాయని,మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు ద్వీపాల ద్వారా లేదా షార్ట్ సర్క్యూట్ ద్వారా జరగకుండా చూసుకోవాలన్నారు.ఒకవేళ జరిగితే మంటలను అదుపు చేయ్యటానికి అందుబాటులో కావాల్సిన పరికరాలు ఉంచుకోవాలన్నారు. సోషల్ మీడియా లో వచ్చే పుకార్లను నమ్మొద్దన్నారు గణపతి ఉత్సవ నిర్వాహకులకు మండపాల వద్ద రాత్రి సమయాల్లో పడుకోవాలన్నారు తద్వారా మండపాల వద్ద రక్షణ ఉంటుందనీ,నవరాత్రుల ఉత్సవాలను సోదరభావంతో ఇతరులకు ఇబ్బంధి కలగకుండా జరుపుకోవలని ఎస్.ఐ. నరేష్ రెడ్డి తేలిపారు.

# చొప్పదండి వార్త

## మట్టి వినాయక విగ్రహాలను పూజించండి

చొప్పదండి ప్రభాతవార్త, .



పట్టణంలోని గీతా విద్యాలయంలో విద్యార్థులు బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాసమడుగు లింగారావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయన పదార్థాలతో తయారు చేసే విగ్రహాలు కాకుండా బంకమట్టితో లేదా పిండితో తయారుచేసే విగ్రహాలనే ఆరా ధించాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలిపారు. దీనివల్ల పర్యా వరణానికి మేలు జరిగి మానవాళి ఇతర పశుపక్షాదులు ఆనందంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి, ప్రిన్సిపాల్ తాళ్లపల్లి కనకయ్య, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన విద్యార్థులు



**చొప్పదండి ప్రభాతవార్త,** పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది ఆదేశాలతో విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేశారు వాటిలో ఉత్తమమైన విగ్రహాలను ఎంపిక చేసి విద్యార్థులకు ప్రోత్సాకాలను అందించారు విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలను ఉచితంగా పలువురికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మట్టి వినాయకులనే పూజించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## హై స్కూల్ విద్యార్థులకు మోడీ కానుక సైకిళ్ల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం మోడీ కానుకగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రవేశపెట్టిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పదవ తరగతి చదివిన విద్యార్థులందరికీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల శాఖ అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో సైకిల్లను పంపిణీ చేశారు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులందరికీ ఈ పథకం ద్వారా సైకిలను అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న నాయ కులు బోట్ల ప్రసాద్,మహిపాల్ రెడ్డి, కెల్లేటి రమేష్, పన్నాటి మల్లేశం, గౌతమ్, లత, రమేష్, శ్రీకాంత్, శ్రీధర్, రాఘవేందర్ పాల్గొన్నారు

## యూరియా కోసం అన్నదాతల పడిగాపులు

### చెప్పుల లైను అధికారుల నిరక్ష్యంతో అన్నదాత విలవిల

### యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకో వాలి



**చొప్పదండి ప్రభాతవార్త,** అహర్నిశలు శ్రమించే అన్నదాతలు యూరియా కోసం పడిగాపులు పడుతున్నారు రైతులకు సరిపడా యూరియా సరఫరా లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందు తున్నారు యూరియా దొరుకుదో లేదో అనే సందేహంతో ముందుగా వచ్చి కాళ్లకున్న చెప్పులను విడిచి లైన్ లో పెడుతున్నారు వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో రైతులు యూరియా విక్రయ కేంద్రానికి వెళ్లి రైతులు తమ చెప్పులను లైన్లో పెట్టారు అన్నదాతలు భారీ సంఖ్యలో తరలి రావడంతో రైతులు ఇబ్బందులకు గురైనారు కేవలం 230 బస్తాలు మాత్రమే వచ్చాయని రైతులు మాత్రం ఎక్కువ సంఖ్యలో ఉన్నారని తెలిసింది రైతులు నాట్లు వేసిన తర్వాత యూరియాను పంటపొలంపై చల్లుతారు ఇంతవరకు సరఫరా లేకపోవడంతో అందరూ రైతులు భారీ సంఖ్యలో యూరియా కోసం బారులు తీరారు అధికారులు నిరక్ష్యం చేయవద్దని రైతులకు సరిపడా యూరియాను తెప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు

## మదర్ తెరిసా ప్రపంచానికి ఆదర్శం ఫాదర్ నాగోతు వినోద్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త,



మదర్ తెరిసా ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో మదర్ తెరిసా జయంతి సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మదర్ తెరిసా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు ఆమె భారతదేశానికి అందించిన సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు నిరుపేద విద్యార్థులకు అక్షరాలు నేర్పించి విజ్ఞానాన్ని అందించిన ఆమె ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## మట్టి గణపతుల వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** మట్టి గణపతి లను వినియోగించడంతో పర్యావరణ పరిరక్షణను సాధించవచ్చు అని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కాట్నాపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ చేయగా శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని మట్టి విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని వాడడం వల్ల వాతావరణ పరిస్థితులు మనకు అనుకూలంగా మారుతాయని అన్నారు రసాయనిక పదార్థాలతో చేసిన గణపతుల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్ నాయకులు మునగాల చందు గౌడ్ ముద్దసాని రంగన్న మునిగాల సుధాకర్ గౌడ్ రాములు ముద్దం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ చొప్పరి శ్రీనివాస్ పలురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గణేష్ మండప నిర్వాహకులకు ముఖ్య సూచనలు

**గ్ణంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండల పరిధిలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు. ఇందుకోసం పోలీస్ శాఖ రూపొందించిన http://policeportal.tspolice.gov.in/index.htm సైట్‌లో వివరాలు నమోదు చేసి, అప్లికేషన్‌ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు. భద్రత – బందోబస్తు కోసం జారీ చేసిన సూచనలు :విగ్రహాల ప్రతిష్టాపకమిషనరేట్ అనుమతి తప్పనిసరి. మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలి.. మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు నిషేధం.బాణాసంచా వాడరాదు.ధ్వని పరిమితి నియంత్రణలో ఉండాలి.మండపాల వద్ద సౌకర్యాలు అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.ఎలక్ట్రిక్ వైర్లు సురక్షి తంగా అమర్చాలి.రాత్రి 10 గంటల తరువాత మైకులు వాడరాదు.తగినంత వెలుగులు ఉండేలా చూడాలి.నిమజ్జనం – ఊరేగింపుక్రమబద్ధంగా నిమజ్జనం జరపాలి.ఇతర మతాల ప్రార్థనా మందిరాల వద్ద శాంతి భద్రతలపై జాగ్రత్త వహించాలి. ట్రాఫిక్ నియమాలు పాటించాలి. ఎటువంటి సందేహాలు ఉన్నా పోలీస్ స్టేషన్‌కి రావాలి లేదా 100కి కాల్ చేసి సమాచారం పొందాలి“ అని ఎస్ఐ వంశీ కృష్ణ సూచించారు.

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త,

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులు వారి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, పెద్ది రాజేందర్, మచ్చ రమేష్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, పెద్ది శ్రీనివాస్, గడమల్ల గంగారాం, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కొనరావుపేట:

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని ఆయన ఉద్యమ వీరుడు అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస అన్నారు మంగళవారం మండలంలోని జంక్షన్ వద్ద మండల గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా హాజరై వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగామాట్లాడుతూ బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారువారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ హైదరాబాద్ నడి బొడ్డున వారి విగ్రహానికి భూమి పూజ చేశారు..బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారు..అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నేడు ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది..బీసీ రిజర్వేషన్లు అమలు అయితే బీసీలకు ఉద్యోగ విద్య రాజకీయ ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతహాగా బీసీ కాకుండా బీసీల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారు..రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం



అభివృద్ధి రెండు కళ్ళుల ముందుకు పోతుంది. అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ సంఘం మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ గౌడ సంఘం మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్ నందు గౌడ్ మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు వెంగల వెంకన్న మాందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి నాగభూషణం మల్లారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రయ్య టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సింగల్ విండో చైర్మన్ నరసయ్య మండల గౌడ సంఘం నాయకులు సభ్యులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా వాలంటీర్లను నియమించాలి

## -ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్

రుద్రంగి-ప్రభాతవార్త:

ప్రమోషన్ లో ఖాళీ అయిన ప్రాథమిక ఉపాధ్యాయుల స్థానాల్లో, అవసరం ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్ల నియామకానికి ఉత్తర్వులు విడుదల చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం రుద్రంగి మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల నుండిసభ్యత్వం నమోదు చేసి ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందంల ఆధ్వర్యంలో ఎస్టీయు మండల శాఖ ఎన్నికలునిర్వహించారు. ఎస్టీయు మండల శాఖ అధ్యక్షులుగా తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా షేక్ హైమద్, కోశాధికారిగా వెంకటలక్ష్మి, మహిళ ఉపాధ్యక్షులుగా సుమతి,జిల్లా కార్యదర్శిగా నవీన్, కార్యదర్శులుగా స్వప్న,



స్వరూపరాణి, పూర్ణిమ, సరితలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందంలు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రమోషన్లోఖాళీ అయిన ప్రాథమిక ఉపాధ్యాయుల స్థానాల్లో, అవసరం ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్ల నియామకానికి ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

ప్రభాతవార్త కోనరావుపేట:



పర్యావరణాన్ని కాపాడాలి మట్టి వినాయకుని ప్రతిష్టించాలని మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులను తయారుచేసి వినూత్నంగా ప్రచారం చేశారు పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పంపిణి చేసిన విద్యాధికారి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పర్యావరణం ప్రస్తుతం కలుషితవుతుందని భావించి విద్యార్థులతో తయారు చేయించిన మట్టి విగ్రహాలను మండల విద్యాధికారి గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## -టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్

చందుర్తి ఆగస్టు 26 ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ అన్నారు, చందుర్తి మండలం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి హాజరైన టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ....2004లో ప్రవేశపెట్టబడిన నూతన పెన్షన్ విధాన అమలైన సెప్టెంబరు ఒకటి పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలన్నారు, కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో యుపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్నీ తీవ్రంగా ఖండిస్తూ తిరిగి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్స్ విద్రో హ దినంగా పాటిస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉదయం నిరసన ప్రదర్శనలు సాయంత్రం మూడు గంటలకు హైదరాబాద్ తెలుగు లలిత కళాతోరణం వద్ద జరుగు పాత పెన్షన్ పోరాట సభను విజయవంతం చేయాలని, రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు, పెన్షన్ భిక్ష కాదని అది ఉద్యోగుల హక్కుని పాత పెన్షన్ సాధించుకునేంతవరకు సమైక్యంగా ఉద్యమించాలని, సమస్య పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే పరిష్కారమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శంకిసాల ప్రభాకర్ రావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణ, రాష్ట్ర భాద్యులు పోతుగంటి రమేష్ పాల్గొన్నారు.




# అక్టోబర్‌లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## -అగ్రహారం అంజన్న ఆలయం వద్ద పనుల పరిశీలన

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న అక్టోబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్‌లను బిసిడి నుండి బిసిఎలకు మార్చాలని తహశీల్దార్‌కు వినతి

రుద్రంగి ప్రభాత వార్త:



ముదిరాజ్ కులస్తులను బిసిడి నుండి బిసిఎలకు మార్చాలని కోరుతూ రుద్రంగి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండఅధ్యక్షులు బోండ్ల సత్యం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు మంగళవారం తాసిల్దార్ పుష్పలతడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా, ఉద్యోగ పరంగా వెనకబడి ఉన్నార న్నారు. ముదిరాజ్ వృత్తి నిర్వీర్యం కావడంతో ఉపాధి లేక ఎంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. ముదిరాజ్ కులస్తులను బిసిడి నుండి బిసిఎలకు మార్చాలని కోరుతూ రుద్రంగిమండల కేంద్రంలోని ఇందిరా చౌక్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ పుష్పలతకు వినతిపత్రం అందజేయడం జరిగింద న్నారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావుపూలే బాయి దంపతుల విగ్రహ ఆవిష్కరణకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గండి నారాయణ, బోయిని చంద్రయ్య, పాల నర్సయ్య, బోయిని రాజు,మరిగడ్డ నరేష్, పోగుల మోహన్, సందీప్, హరీష్, అశోక్ తో పాటుతదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల కరీంనగర్ రహదారి కొండగట్టు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి భర్త అడువాల లక్ష్మణ్ జగిత్యాల పట్టణంలోని మహావీర్ ఆసుపత్రిలో ఉండగా హాస్పిటల్ లో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలీసుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట. కాంగ్రెస్ నాయకులు గాజంగి నదన్న , శీలం సురేందర్ , రఘువీర్ గౌడ్ , అద్నాన్ తదితరులు ఉన్నారు...

## గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి

**గోదావరిఖని ఏసిపి రమేష్**

**మంథని , ప్రభాతవార్త :**

గణపతి నవరాత్రి సభలో భాగంగా గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పూర్తిస్థాయిలో పాటించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రుషికా ఫంక్షన్ హాల్ లో మంథని సిఐ రాజు ఆధ్వర్యంలో గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మండపాల నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. డి జె లకు అనుమతి లేదనీ రాత్రి 10 గంటల




తర్వాత మైక్ వాడొద్దన్నారు.మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనీ. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలనీ గణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడ కూడదన్నారు. అనుమానిత వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ హెచ్చరించారు. గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించి పోలీసు వారికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఎస్ఐలు రమేష్, నరేష్ , మండప నిర్వహకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బేకరిలో పని చేసే కార్మికునికి నష్టపరిహారం ఇప్పించాలి

**మంథని సహాయ కార్మికశాఖ అధికారికి ప్రజాసంఘాల వినతి**

**మంథని రూరల్ , ప్రభాతవార్త :**

మంథని పట్టణంలో వెంకటేశ్వర స్వీట్ హౌస్ లో పనిచేస్తున్న కార్మికుడు కాసు అజయ్ గత వారం రోజుల క్రితం బిల్డింగ్ పై నుండి పడిపోయి తీవ్రంగా గాయపడి అతనికి రెండు కాళ్లు విరిగి వెన్నెముక దెబ్బ తిన్నాయని తనకి వైద్య సదుపాయం కల్పిస్తున్న చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారికి ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందించారు. మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కార్మికుడు కాసు అజయ్ గత కొంతకాలంగా స్వీట్ హౌస్ లో పనిచేస్తున్నాడని శ్రీ వెంకటేశ్వర స్వీట్ హౌస్ యజమాని స్వీట్ హౌస్ పనులే కాకుండా కార్మికులను సొంత ఇంటి పనులకు బిల్డింగ్ నిర్మాణ పనులకు ఉపయోగించుకుంటున్నారని అన్నారు కార్మికులకు చాలీచాలని వేతనాలు చెల్లిస్తూ కార్మికులను శ్రమదోపిడికి గురిచేస్తున్నారని కార్మికులతోటి సమయానికి మించి పనిచేయిస్తున్నాడని రాత్రి పదకొండు గంటల వరకు కార్మికులతో బేకరీలో మరియు ఇతర పనులను చేయిస్తున్నాడని అన్నారు కాసు అజయ్ అనే కార్మికుడు



స్వీట్ హౌస్ పనులే కాకుండా యజమాని ఇంటి వద్ద అన్ని రకాల పనులు చేస్తున్నా కార్మిక శాఖ నిబంధనలకు విరుద్ధంగా యజమాని కార్మికులచే పని చేయిస్తున్నాడని విమర్శించారు ఈ క్రమంలోనే ఇంటి యజమాని బిల్డింగ్ నిర్మాణ పనులు చేస్తుండగా అజయ్ అనే కార్మికుడు ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడిపోవడం జరిగిందని అన్నారు ఇట్టి సంఘటనపై సమగ్రమైన విచారణ జరిపి కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలని యజమాని చేత కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించి నిరుపేద కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ ఉన్నారు.

## కేటీఆర్ సేనను గ్రామ గ్రామనా బలోపేతం చేస్తాం

**జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్**

**ఓదెల, ప్రభాతవార్త:**



కేటీఆర్ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా బిణవేణి పర్శ రాములు ని నియామకం చేసిన కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ హాజరై రూపు నారాయణపేట గ్రామానికి చెందిన బినవేణి పర్శరాములు ను కేటీఆర్ సేన నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా నియామకపత్రం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికప్పుడు నిలధిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ తీరును ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింపజేస్తామన్నారు. అనంతరం పర్శరాములు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ కు రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్,కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, బీనవేణి పరశురాం,అంజన్ రెడ్డి,గడ్డం అజయ్,వినయ్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకుల పంపిణీ


**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం వాడ్కాపూర్ గ్రామంలో మంగళవారం వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకులు బీజేపీ యువ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎన్నో సంవత్సరాలుగా గ్రామపంచాయితీ కి తమ విధులతో గ్రామ అభివృద్ధికి దోహద పడుతున్నారు.అంతేకాకుండా గ్రామ ప్రజలకి పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవ వెలకట్టలేనిది,కరోనా కష్ట కాలంలో వారి ప్రాణాలని పనంగా పెట్టి గ్రామ ప్రజలకి సేవలందించారు.అలాంటి వీరు గ్రామ పంచాయతీ సిబ్బంది మాత్రమే కాదు వాడ్కాపూర్ గ్రామ ప్రజలందరికీ కుటుంబ సభ్యులు అని వారు కొనియాడారు.గ్రామంలో అనేక పనులు చేస్తున్న సిబ్బంది ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా జాగ్రత్త వహిస్తూ వాడ్కాపూర్ గ్రామ ప్రజలకి వారీ సేవలు కొనసాగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సిబ్బంది ఎం డి. అప్సర్,ఇంజపురి లచ్చయ్య,తిరుపతి,లింగంపల్లి శంకర్,అసంపల్లి లక్ష్మణ్,మొగురం బెనర్జీ,మహంకాళి లచ్చయ్య , గుండేటి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త



## విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

**ఏసిపి మడత రమేష్**

**రామగిరి , ప్రభాతవార్త :**



విద్యార్థులపై తప్పకుండా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు.రామగిరి మండలం బేగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఏసిపి రీడింగ్ చైర్స్, రైటింగ్ ప్యాడ్స్, లాంప్స్ పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతమైన ఉపాధ్యాయులు ఉంటారని మరోవైపు తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు.విద్యార్థులు మొబైల్ ఫోన్ తో పాటుగా ఫేస్ బుక్ వాట్సాప్ ఇంస్టాగ్రామ్ షేర్ చాట్ తదితర సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లకు దూరంగా ఉండాలని అంతేకాకుండా ఏపీకే ఫైల్స్ లింక్స్ ఓటిపిల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గర్వించదగిన వారందరూ అతి సామాన్యమైన కుటుంబం నుండి కష్టపడి చదువుకున్న వారేనని ఏసిపి మడత రమేష్ గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామ్ కిషన్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 1360 నిరక్షరాశులను అక్షరాస్యులుగా చేయడమే మన బాధ్యత ఎంఈఓ

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మోడల్ స్కూల్ లో మండలంలోని 22 గ్రామాల వివోఏ లకు అలాగే ఉపాధ్యాయులకు అక్షరాస్యత గురించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రమేష్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ మండలంలో 1360 మంది నిరక్షరాస్యులు వివిధ గ్రామాలలో ఉన్నారని వీరిని అక్షరాస్యులుగా మార్చడానికి ఒక గ్రామం యూనిట్గా తీసుకొని వారికి శిక్షణ ఇచ్చారు మండల స్థాయిలో వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు శ్రీనివాస్,కిరణ్, మండల ఏ.పీ.ఎం. శ్రీ సంపత్ మహిళా సంఘాల సభ్యులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పీలు పాల్గొన్నారు .

## రైతులకు అవగాహన సదస్సు

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో మంగళవారం రైతు వేదికలో రైతులకు పత్తి,వరి లో వచ్చే చీడపీడల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు.రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రైతులకు సూచనలు అందించారు.సింగిల్ విండో డైరెక్టర్ జంగం సతీష్ జిల్లా వ్యవసాయ అధికారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష,ఏఈవో శ్రీ వాణి,సింగిల్ విండో డైరెక్టర్ జంగం సతీష్, రైతులు శేఖర్,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చాలంటూ బీఆర్ఎస్ ధర్నా

### -రైతులకు సరిపడా యూరియా అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి హామీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



యూరియా కొరత తీవ్రంగా ఉండటంతో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు సరిపడా యూరియా బస్తాలు అందించాలని కోరుతూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద జగిత్యాల, ధర్మారం ప్రధాన రహదారిపై రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై రైతులతో ధర్నా చేపట్టడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి వ్యవసాయ అధికారులు వచ్చి యూరియా అందించే ఏర్పాటు చేస్తామని చెప్పిన వినకపోవడంతో జిల్లా వ్యవసాయ అధికారులు రావాల్సిందే అంటూ బి ఆర్ ఎస్ శ్రేణులు,రైతులు పట్టుబట్టారు.జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి సిహెచ్ ర్నాచందర్ ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడారు రెండు రోజుల్లో రైతులందరికీ సరిపడా యూరియా అందిస్తామని హామీ ఇవ్వటంతో ధర్నా విరమించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ మాట్లాడుతూ రైతులు ఉదయం ఐదు గంటల నుండి సొసైటీ కేంద్రాల వద్ద బారులు తీరి క్యూలైన్లలో నిలబడుతున్నారని ఉదయం లేచింది మొదలు తిండి తిప్పలు మాని సహకార సంఘాల ముందు బారులు తీరినా బస్తా యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులన్నీ వదిలేసి యూరియా కోసం రేయి పగలు తేడా లేకుండా సొసైటీల ముందు బారులు తీరుతున్నారన్నారు. పంటలు వేసిన 20 రోజుల్లోపే ఎరువులు చల్లాలని ఆ తర్వాత వేసినప్పటికీ దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఇలాంటి దుస్థితి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారన్నారు.ప్రజలు 420 హామీలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందన్నారు.యూరియా అందించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్, నల్ల శ్యామ్, మాజీ ఎంపీటీసీలు ఒరగంటి అశోక్ రావు,గోసుకుల రాజన్న, గోలి లక్ష్మీ గంగారెడ్డి, కొక్కుల భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి,మాజీ ఉపసర్పంచ్లు మారం రాజశేఖర్ ,ఒడ్నాల అంజయ్య, ఎడమల మల్లారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ బోయపోతు గంగాధర్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్,యువత అధ్యక్షులు చెవుల రవీందర్,విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవారి చందు,మార్కెట్ డైరెక్టర్ కచ్చు కొమురయ్య,నాయకులు కనుకుంట్ల పెద్ద లింగారెడ్డి సామల వీరస్వామి, భోజనపు శ్రీనివాస్, కలకోట సత్యం,కూన రాజేందర్, జనుప వెంకటేష్, సల్లూరి శోభన్ గౌడ్,మహిళా రైతులు, రైతులు పాల్గొన్నారు

# రైతులకు యూరియా సరఫరా చేయాలంటూ బిఆర్ఎస్ నేతల రాస్తారోకో

ధర్మపురి, ప్రభాతవార్త:

యూరియా కొరత లేకుండా రైతులకు తమ వ్యవసాయ సాగుకు సరిపడా సరఫరా చేయాలంటూ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు మంగళ వారం డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల నిరక్ష్యం, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాస్తారోకో నిర్వహించడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకొని బి ఆర్ ఎస్ నాయకులను సముదాయించి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాజేష్, భీమన్న, శేఖర్, వేణుగోపాల్, శ్యాం, మహేష్, యూనిస్, శేఖర్, నర్సయ్య, ఎల్లా గౌడ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి తీరంలో పుష్కర ఘాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రం లోని గోదావరి తీరాన్ని జగిత్యాల జిల్లా అదనప కలెక్టర్ బిఎస్ లత మంగళవారం సందర్శించి గతంలో నిర్మించిన పుష్కర ఘాట్లను పరిశీలించారు. జులై 2027లో నిర్వహించనున్న పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు పుష్కర ఘాట్లను ఆమె పరిశీలించారు. అలాగే పలు అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ సుమన్ తదితరులున్నారు.

## దేవస్థానం ఆధ్వర్యంలో గణేశుడి మట్టి విగ్రహాలు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



గణపతి పండగ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ మ్నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం దేవస్థానం ముందు భక్తులకు మట్టితో తయారుచేసిన గణేశుడి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి దేవాలయానికి వచ్చిన భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ఆలయ ఈవో శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు, దేవస్థానం అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుక

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో మట్టి గణపతులను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడదాం అంటూ ముందస్తు వినాయక చవితి వేడుక నిర్వహించారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి మాట్లాడుతూ, ముందస్థుగా విద్యార్థులందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితి పండుగగా జరుపుకోవడం, భారతీయ సంస్కృతిలో భాగమని, నవరాత్రులు వినాయకుని విగ్రహాలకు పూజలు చేసి నిమజ్జనం చేస్తారని, దేశ ప్రజలలో ఐకమత్యం పెంపొందించే ముఖ్యమైన పండగానే విద్యార్థులకు వివరిస్తూ మట్టి విగ్రహాలను పూజించాలని రసాయనాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగించి చేసిన విగ్రహాలను పూజకు వినియోగించడం వలన ప్రకృతి కలుషితం అవుతుందని అలాగే మట్టి తో చేసిన గణపతులు పూజకు వినియోగించడం వలన పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని, విద్యార్థులకు అవగాహన కల్పించారు,అలాగే మట్టి గణపతులు తయారు చేసిన విద్యార్థులకు, పోటీ నిర్వహించి బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్ రమాదేవి, ఆర్ మాలతి, వి.ప్రశాంత్, డి. శ్రీలత, జి.శిరీష , విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలిబాల్ కిట్ అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జిల్లా వాలీబాల్ పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్న వాలీబాల్ క్రీడాకారులకు చిల్వకోడూర్ మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ టీ షర్ట్, వాలీబాల్, నెట్ స్పాన్సర్ చేశారు.మండలం లోని చిలువకోడూరు గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనడానికి వెళ్తున్న సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి చేతుల మీదుగా వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. క్రీడలలో మంచి ప్రావీణ్యం సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎల్లవేళలా ముందు ఉంటానని మాజీ ఎంపీటీసీ తిరుపతి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుండి బుజ్జన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య, పాక్స్ డైరెక్టర్ సికినికాంతం నాగయ్య, నక్క కొమురయ్య ,చొప్పదండి చంద్రయ్య ఫక్రుద్దీన్, గడ్డి కొమరయ్య, అల్లాడి వేణు, ఏదుల గంగయ్య, గుండి శేఖర్, తాండ్ర స్వామి , నక్క సతీష్ తోట్ల సురేష్ ,భూసారపు వెంకటేష్, ముద్దం సాయికుమార్, నిజాముద్దీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైన్స్ టెండర్లలో 25 శాతం గౌడ్ కులస్తులకు కోట ఇవ్వాల్సిందే

### -బుగ్గారం మండల గౌడ్ సంఘం అధ్యక్షులు మూల శ్రీనివాస్ గౌడ్

బుగ్గారం-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు మూల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడల అన్నలకు మద్యం షాపులలో 25శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి మేనిఫెస్టో లో పెట్టి ఇప్పుడు పాత వాటినే కొనసాగించడం గౌడ జాతిని మోసాగించడమే అవుతుందని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 25శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు మూల శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమం లో తెరాస పట్టణ అధ్యక్షులు పొన్నం సతయ్య గౌడ్ తెరాస మండల ఉప అధ్యక్షులు బిసగోని తిరుపతి గౌడ్ గౌడ సంగము ఉపాధ్యక్షులు ముంజల కొమురెల్లి గౌడ్ ఎక్స్ వార్డు సభ్యులు పొన్నం శంకర్ గౌడ్ నవీన్ గౌడ్ చింటూ గౌడ్ పాల్గొన్నారు



# సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి



■రెండు షిఫ్ట్ లలో ఉత్పత్తి చేయాలి

■త్వరలో ఆర్డర్ల బిల్లులు చెల్లిస్తాం

■చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

సిరిసిల్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త:

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అంద జేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు.ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15వ తేదీ లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని, మరిన్ని ఆర్డర్లు వస్తాయని వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు.వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు.సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

■ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

■సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

■కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు అంబులెన్సును వారి ఆసుపత్రుల్లోనే నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు.సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా



సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పత్రిలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

-48 లక్షల నిధులకు, శంకుస్థాపన ప్రారంభోత్సవాలు

-గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేసిన

ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని అదేవిధంగా రైతులకు,పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అలాగే బయమ్మపల్లి గ్రామంలో 38 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం అలాగే పలు సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు అదేవిధంగా బయమ్మపల్లి గ్రామంలో 38 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనం అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. గత పాలకులు పేద ప్రజలందరి నడ్డి విరిచి వారు మాత్రం లాభాల్లో ఉన్నారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని గుర్తు చేశారు గత ప్రభుత్వం రెండు దఫాలుగా పరిపాలించి పేదవాడికి ఒక్క ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు చేయడంతో ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇవ్వడంతో వారు సంతోషిస్తున్నారని అదేవిధంగా మండలంలోని గ్రామాలలో అర్హులై కట్టుకునే వారికి ఇండ్లు మంజూరు చేస్తామని వారు ఎలాంటి అపోలకు గురి కావద్దని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గోపు నారాయణరెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, మాజీ సర్పంచులు పడాల రాజు తెలుసూరి కొమురయ్య అంకం రమేష్ పుప్పాల శంకర్ సామ ఢిల్లీ శంకర్ నాయకులు కంకణాల భాస్కర్ రెడ్డి బైరి రవి గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సిరిసేట్టి రాహుల్ గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్లు బొంగోలి శ్రీనివాస్ గౌడ్ ఆలయ డైరెక్టర్ కట్కూరి సమ్మిరెడ్డి నిర్ల శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ తంగళ్ళపల్లి నరసింహారెడ్డి అబ్బిడిపల్లె గ్రామ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం... పేరు కోసం ఇవ్వడం లేదు

-విద్యార్థులు భవిష్యత్‌లో బాగుపడాలనే సైకిళ్లు ఇస్తున్నా...

- పార్లమెంట్ సభ్యునిగా ఉన్నంత కాలం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తా

- కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్

వేములవాడ, ప్రభాతవార్త.

ఓట్ల కోసం, పేరు కోసం సైకిళ్లు ఇవ్వడం లేదని, విద్యార్థులు రెగ్యూలర్‌గా స్కూల్‌కు వెళ్లి బాగా చదువుకొని భవిష్యత్‌లో బాగుపడాలనే ఉద్దేశ్యంతోనే విద్యార్థులందరికీ సైకిళ్లను ఇస్తున్నానని కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ తెలిపారు. తాను పార్లమెంట్ సభ్యునిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్‌లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తానని అన్నారు. వేములవాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోదీ గిఫ్ట్ పేరుతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, డిఈఓతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తదితరులున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పేదరికంతో పడే ఇబ్బందులు తనకు తెలుసునన్నారు. తాను కూడా పేద కుటుంబం నుంచే వచ్చానని, ఆ బాధలు అనుభవించానని తెలిపారు. వేములవాడ రాజన్న స్వామి నైవేద్యంగా భావిస్తూ సైకిళ్లను పంపిణీ చేస్తున్నానని అన్నారు. గతంలో కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల నియోజక వర్గాలో సైకిళ్ల అందుకున్న విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉన్నారని, సమయానికి క్లాసులకు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులంతా లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, దాని కోసం కష్టపడి ముందుకు సాగాలని అన్నారు. తాను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజా ప్రతినిధిగా కొనసాగుతున్నానని తెలిపారు. రెండు సార్లు ఎంపీగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన తాను ఇప్పుడు కేంద్ర మంత్రిగా సేవలందిస్తున్నానని, మీరంతా కష్టపడి తల్లిదండ్రులు మీ కోసం పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకొని తలదించుకొని చదవి, తల్లిదండ్రులు తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. విద్య పట్ల మోడీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉందన్నారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8లక్షల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశారని అన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను గమనించాలని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్‌కేజీ నుంచి 6వ తరగతి వరకు మోదీ కిట్స్‌ను పంపిణీ చేస్తామని, ఒక స్కూల్ బ్యాగ్‌తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు ఇతర సామగ్రి ఇందులో ఉంటాయని తెలిపారు.





# గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గర్భస్త లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్త పూర్వ, గర్భస్త లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లిజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ, లి మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించబడు తుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీచేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తా మని డిఎంహెచ్ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుం టూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావే శంలో ప్రోగ్రాం ఆఫీసర్, ఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే రాజగోపాల్, డెమో వెంకటేశ్వర్లు, సంబంధించిన అధికారులు, తదితరులున్నారు.

## ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళ వారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం లో పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజు లలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలో డార్క్‌ఏరియా ఉండకుండా అవసర మైన కొత్త విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని, థర్డ్ వైర్ సమస్య విద్యుత్‌శాఖ తో సమన్వయం చేసు కుంటూ నివారించాలని అన్నారు. ప్రతి రోజు 100 ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరణ చేయా లని, రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువల లో, మెయిన్ రోడ్డు, బహిరంగ ప్రదేశాలలో పారిశు ధ్య నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వినాయ క నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల సమీ పంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపటా లని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సి పల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ. సతీష్‌సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో మట్టి గణపతుల పంపిణీ

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం సదాశయఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నారు ప్రకృతిని ప్రేమిద్దాం ప్రకృతిని ఆరాధిద్దాం మట్టి గణపతులను పూజిద్దాం అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో 100 మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొన్న జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారి మండల అధ్యక్షుడు కొండ్ర వేణు సదాశయ ఫౌండేషన్ మెంబర్స్ క్యాతం మల్లేశం, మెర్గు సారంగం క్యాతం వెంకటేశ్వర్లు క్యాతం రాజేంద్రప్రసాద్ మెరుగు మల్లేశం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిని ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిలింగమూర్తి రామకృష్ణారెడ్డి రమేష్సార్ కేస్ వాసు అభినందించారు.

## అభివృద్ధి దిశగా ఓదెల మల్లన్న ఆలయం మంత్రి , ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ లను గొంగడితో సన్మానం

ఓదెల, ప్రభాత వార్త:



రాష్ట్రంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రాలలో ఒకటైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నూతన పాలకవర్గా ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ సంక్షేమం శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు లకు గొంగడి కప్పి ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తామని చెప్పడం ఆలయ భూములను కాపాడుతామని హామీ ఇవ్వడంతో మండల ప్రజలు పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ గొంగడితో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,తెలంగాణ ఉద్యమకారులు , పలు కుల సంఘాల నాయకులు , మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## బిజెపి నాయకుల గృహ నిర్బంధం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్రంలోని రైతు సమస్యలపై బిజెపి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి సమర్పించే కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంగా మంగళవారం నాయకులను, కార్యకర్తలను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ మాజీ కన్వీనర్ ఠాకూర్ రాంసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కే ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందని అన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, రైతులకు రైతు భరోసా వంటి విషయాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఈ విషయాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలను ఖండిరచారు. గృహనిర్బంధం అయిన వారిలో సీనియర్ నాయకులు అశోక్ రావు, జంగ చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, పర్శు సమ్మయ్య, వల్లంపల్లి శ్రీనివాసరావు, చిలివేరి ఓదెలు, మోటం నర్సింగం, ఎండి.పహీం, క్రాంతి కుమార్, తూడి రవీందర్, సతీష్, సందీప్, బటేష్, తిరుపతి, లక్ష్మి నారాయణ, పరస శంకర్, బండ కరుణాకర్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీకాంత్, పయ్యావుల శ్రీనివాస్, సదానందం, కొమ్ము తిరుపతి, జిట్టి రాజు, వెంకటకృష్ణ హర్ష తదితరులున్నారు.

## పర్యావరణ హిత మట్టి గణేషులనే ప్రతిష్టించాలి

రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



పర్యావరణ హిత మట్టి గణేషులనే ప్రతిష్టించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణ శ్రీ సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేష్ విగ్రహాలను రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను ప్రోత్సహించడానికి కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఐబి కాలనీలో మరుగు దొడ్డి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్‌లో కళా జాతాల ప్రదర్శన నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించడం, దోమ కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రతలపై పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాధికారులతో సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియా పర్సనల్ అధికారులు, సంక్షేమాధికారులు, పిఓలతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. గనులు, డిపార్ట్‌మెంట్‌లలో గైర్హాజర్ ఉద్యోగుల గురించి, సిఎంపిఎఫ్ నామినేషన్లు పెండిరగ్, కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. ఈ సమావేశంలో డివైపిఎం ఎన్.వేణు, సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, సంక్షేమాధికారులు రవీందర్, గణేష్, నాగరాజు, శ్రీనివాస్, సాయి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెలమండలం గోపరపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గోపు నారాయణరెడ్డి కి శాలువా కాప్పీ స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బైరి రవి, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ కోశాధికారిగా చెల్పూరి సతీష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కోశాధికారిగా చెల్పూరి సతీష్ నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆయనను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తూ, విద్యార్థి నాయకునిగా, యూనియన్‌లోక్రియాశీలకంగా పనిచేస్తున్నందుకు నియమించినట్లు పేర్కొన్నారు. తనను నియామకానికి సహకరించిన గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, నియమించిన అధ్యక్షులు మిర్యాలరాజిరెడ్డి, సహకరించిన కాపు కృష్ణ, సురేందర్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .

# పారదర్శకంగా ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు

**-టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు పారదర్శకంగా చేపడుతున్నామని టియూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల పట్టణ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలు, ఛానల్లలో పని చేసే వర్కింగ్ జర్నలిస్టులకే ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కల్పిస్తామన్నారు. ఇది ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ కావున ఇందులో ఇతర యూనియన్ ల సభ్యులకు అవకాశం లేదని తెలిపారు. ఇతర యూనియన్ల నుండి ఆసక్తి, అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులు ఐజేయులో సభ్యత్వం తీసుకుంటే ఈ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కల్పిస్తామన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు ఈ నెల 26 నుండి సెప్టెంబర్ 2 న సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. సభ్యత్వ కమిటీ కన్వీనర్ కొత్తూరి మహేష్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యత్వాల నమోదులో జిల్లా కమిటీ జారీ చేసిన నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. సెప్టెంబర్ 2 న సభ్యత్వాల నమోదు ముగిసిన తర్వాత వాటిని పరిశీలించి అనర్హులను తొలగిస్తామన్నారు. జిల్లా కమిటీ ప్రతిపాధించిన నియమ నిబంధనలు ప్రతి ఒక్కరికి వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగుల గోపాల చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, చింత నరేష్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సభ్యత్వ కమిటీ సభ్యులు కందుకూరి శశిధర్, ఆదిల్, వంశీ, పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, బైరీ రాజేష్, నారాయణ రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఇక్రాముద్దీన్, తోట హన్మంతు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియాకు కొరత లేదు

**–జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్**

సూర్యాపేట, ఆగస్ట్ 26, ప్రభాతవార్త :



జిల్లాలో ,యూరియాకు కొరత లేదని సరిపడా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తేజాస్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు డీఏఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, మండల విస్తరణ అధికారులు మరియు కోపరేటివ్ డివిజనల్ అధికారులతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూరియా సరఫరా పై సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా ఈ రోజు వరకు అందుబాటులో ఉన్నదని, అదేవిధంగా రాబోవు 2, 3 రోజులలో 1000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా కానున్నదని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఈ నెల వరకు అవసరం అయిన దానికంటే అనగా ఈ రోజు వరకు 29000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 31000 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయటం జరిగిందని రైతులు ఎవరు కూడ ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారి అవసరాలకు తగ్గట్టుగా నిరంతరం ఈ సీజన్ పూర్తయ్యే వరకు యూరియా సరఫరా చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అందువలన యూరియా దొరకదని ఆందోళనతో రైతులు ఎవరు ముందస్తుగా యూరియా కొనుగోలు చేయరాదని, జిల్లాలో 5600 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉన్నదని, యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా మంచి ఫలితాలను ఇస్తుందని తెలిపారు. దీనిని అన్ని రకాల పురుగు మందులలో కలిపి పిచికారి చేయొచ్చని చెప్పారు. వ్యవసాయ అధికారులు నిరంతరం అన్ని సొసైటీలలో మరియు ఎరువుల దుకాణాలలో యూరియా సరఫరాను జాగ్రత్తగా పరిశీలించాలని, కోపరేటివ్ అధికారులు కూడ నిరంతరం యూరియా సరఫరాను పర్యవేక్షి ంచాలని కలెక్టర్ ఆదేశించారు.

# సైబర్ క్రైమ్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని యువత ఎక్కువగా సోషల్ మీడియా ఆన్లైన్ గేమ్స్ బ్యాంకింగ్ యాప్‌లు డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు సోషల్ మీడియా లో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించకూడదని వ్యక్తిగత ఫోటోలు వివరాలను షేర్ చేయకూడదని సూచించారు బ్యాంకు అకౌంట్, డెబిట్/క్రెడిట్ కార్డు ఓటీపీ నంబర్లను ఎవరితోనూ పంచుకోవద్దని ఫిషింగ్ ఫేక్ వెబ్‌సైట్లు అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని ఆన్‌లైన్ వేధింపులు ఎదురైనప్పుడు నిశ్శబ్దంగా ఉండకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఎక్కువ లాభాలు వస్తాయని చెబుతూ ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెట్టమని ప్రలోభపెడతారు. తెలియని వెబ్‌సైట్లలో యాప్‌లలో ఇన్వెస్ట్ చేయవద్దని సులభంగా డబ్బు సంపాదించండి అనే పేరుతో మెసేజ్‌లు యాప్‌లు పంపించి మోసాలు చేస్తున్నారు ఇలాంటి ఆఫర్లు నమ్మకూడదని గుర్తింపు లేని యాప్‌లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని హెచ్చరించారు లోన్ ఇస్తామని చెప్పి ఫేక్ యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి తర్వాత వడ్డీ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నందున ప్లేస్టోర్ నుండి రిజిస్టర్ అయిన యాప్‌లు మాత్రమే వాడాలని సూచించారు తెలియని నంబర్ల నుండి వచ్చిన ఓటిపి పిన్ లింకులు షేర్ చేయకూడదని అలాగే సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ . సైబర్ క్రైమ్. జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు తక్షణం సమాచారం ఇవ్వడం వలన బాధితులు తమ డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ సూచనలను గమనించి ఆచరణలో పెట్టాలని సూచించారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్పు

కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, వెల్ఫేర్ కమిషనర్
శ్రీ డి. శ్రీనివాసులు






జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్పు అందజేస్తున్నట్లుకేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, వెల్ఫేర్ కమిషనర్.. శ్రీ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతరం కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ, వెల్ఫేర్ కమిషనర్.. శ్రీ డి. శ్రీనివాసులు గల, అసిస్టెంట్ వెల్ఫేర్ కమిషనర్ అభినవ్ తివారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురానిపేటలో బీడీ కార్మికుల పిల్లల చదువుచున్న వారికి నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ వారిచే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ప్రారంభించినారు ఇట్టి బీడీ స్కాలర్షిప్ అర్హులైన బీడీ ఆకార్మికుల పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని ఆన్లైన్ ఎన్ఎస్పి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు ఆహ్వానిస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ నుండి ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి మన జగిత్యాల మండలం విద్యాధికారి చంద్రకళ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనిల్ కడం బీడీ కంపెనీ మేనేజర్ పురుషోత్తం దాసుగారు ప్రధానోపాధ్యాయులు డి.తిరుపతి ఉపాధ్యాయ బృందం రమణాచారి చంద్రశేఖర డాక్టర్ శ్రీకాంత్ జె, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్ మెడికల్ ఆఫీసర్ , శ్రీనివాస్ ఫార్మసీ ఆఫీసర్ మరియు సిబ్బంది బీడీ కార్మికుల నాయకురాలు కొక్కుల శాంతమ్మ ,లక్షి ్మ ,జ్యోతి లు పాల్గొన్నారు. వెల్ఫేర్ కమిషనర్ జగిత్యాల పట్టణంలో ఉన్న ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోవాలని వివరించారు ఓల్డ్ హై స్కూల్ న్యూ హైస్కూల్ వీక్లీ బజార్ హై స్కూల్ ఆక్స్ఫర్డ్ హైస్కూల్ జ్యోతి హై స్కూల్ దాదాపు 2000 మంది పిల్లలకు విద్యార్థులతో వివరణ ఇస్తూ వారిని ఎన్ఎస్పి పోర్టల్ ద్వారా మీసేవ కేంద్రాల్లో చేసుకోవాలని తెలియజేసినారు.

# బహరేన్ జైలు నుంచి ఐదుగురిని విడిపించండి

**సీఎం ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు ముగ్గురు నిజామాబాద్, ఒకరు జగిత్యాల, మరొకరు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బహరేన్ లో రెండేళ్ళ జైలుశిక్ష విధించబడిన ఐదుగురు తెలంగాణ కార్మికుల కుటుంబ సభ్యులలో నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు సహాయం కోసం మంగళవారం హైదరాబాద్ లోని ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి ని ఆశ్రయించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సూచన మేరకు వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట అందరు కల్సి ఒక ఉమ్మడి వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లు గల్ఫ్ కుటుంబాలను సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ వద్దకు తీసికెళ్లి సమస్య తీవ్రతను వివరించారు. వారి గోడు విన్న వెంటనే ఆమె సీఎంఓ లో కీలక అధికారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ వి. శేషాద్రి దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లారు. గల్ఫ్ కుటుంబాల వెంట బొజ్జ అమరేందర్ రెడ్డి, బషీర్ అహ్మద్, మోత్కూరి నవీన్ గౌడ్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు. గడువు తీరిన ఆహార ఉత్పత్తుల తేదీలను ఫోర్జరీ చేసి మార్చడం, నిల్వ, మార్కెటింగ్, అమ్మకం చేసిన ఆహార భద్రతా కేసులో... ముగ్గురికి మూడేళ్లు, 19 మందికి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంఘటన ఇటీవల బహరేన్ లో జరిగింది. వీరిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన నకిడి లింబాద్రి (డిచుపల్లి), కర్రోల్ల లక్షి ్మనర్సింహ (మల్లారం), తిమ్మజడ సంతోష్ (తిర్మన్ పల్లి), జగిత్యాల జిల్లాకు చెందిన గోవింద్ రాకేష్ (రత్నాపూర్), రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బంటు బాబు (కొండాపూర్) అనే ఐదుగురు యువకులు ఉన్నారు. గోదాములో ఆహార ఉత్పత్తులపై లేబుళ్లు తొలగించి, కొత్త తేదీలతో స్టిక్కర్లు అతికించడానికి కంపెనీ యాజమాన్యం కార్మికులను ఉపయోగించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చెప్పినట్లు డ్యూటీ చేయడం, చేసేపని మంచో... చెడో అవగాహన లేకపోవడం ప్రవాసీ కార్మికుల పాలిట శాపమైందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా జైల్లో ఉన్న కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని కోరారు. బహరేన్ లోని తెలంగాణ సామాజిక సేవకులు కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు. యజమాని ఒత్తిడి వలన అమాయకులైన కార్మికులు విధులు నిర్వర్తించిన విషయాన్ని గమనించాలని, ప్రత్యేక కేసుగా పరిగణించి వారికి ఖిక్షమాబిక్షఖి లభించేలా చూడాలని బాధితుల కుటుంబ సభ్యులు నకిడి గంగామణి (డిచుపల్లి), కర్రోల్ల సరస్వతి (మల్లారం), తిమ్మజడ నర్సవ్వ (తిర్మన్ పల్లి), గోవింద్ విజయ (రత్నాపూర్), బట్టు స్నేహ (కొండాపూర్) లు కోరుతున్నారు.



# ప్రజల మన్ననలు పొందేలా జవాబుదారి తనంతో పని చేయాలి

**బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**
**బసంతనగర్ పోలీస్ స్టేషన్‌లో సీపీ తనిఖీలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం సీపీ మంగళ వారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీ తీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్



ఏవిధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు, బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని కలిగించడంతోపాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిపి పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, బసంత్ నగర్ ఎస్ఐ స్వామి పాల్గొన్నారు.

# కష్ట కాలంలో రైతులకు అండగా సహకారసంఘం

**చైర్మన్ చదువు రాంచంద్రా రెడ్డి**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త.



కష్ట కాలంలో రైతులకు యూరియా అందిస్తూ శ్రీరాంపూర్ సహకార సంఘం అండగా నిలుస్తుందని సహకారసంఘ అధ్యక్షులు చదువు రాంచంద్రారెడ్డి తెలిపారు. పిఎసిఎస్ మండల కేంద్రంలో చైర్మన్ చదువు రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఈ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని భావించి పెద్దపల్లి శాసన సభ సభ్యులు .విజయ రమణా రావు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాలతి నాగార్జున సంబంధిత అధికారుల కృషి తో ముందస్తు ప్రణాళికతో యూరియా బస్తాలను సహకార సంఘానికి తెప్పించి యూరియా బస్తాల కొరత లేకుండా రైతుల అవసరాలను తీరుస్తున్నామని తెలిపారు. గత సీజన్ లో .010424 నుండి 250824 వరకు 11,872 బస్తాలు విక్రయించగా, ఈ సీజన్ లో 010425 నుండి .250825 వరకు 13741 బస్తాలు విక్రయించడం జరిగిందని తెలిపారు. రైతులు ఎక్కువగా సహకార సంఘం మీదనే ఆధారపడుతున్నందున వారి అవసరాలకు అనుగుణంగా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు అవసరాలకు అనుగుణంగా యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# సింగరేణి సిబిఎస్ఈ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**అధికారులకు సిఐటియు, విద్యార్థుల తల్లిదండ్రుల వినతి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2లోని సెక్టార్ 3 సిబిఎస్ఈ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఆర్జీ 2 డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) అరవింద్ రావుకు అధికారులకు సిఐటియు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం వినతి అందజేశారు. పాఠశాల రవాణాకు సంబంధించి మూడు బస్సుల టెండర్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, వాటిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లంచ్ బ్రేక్‌లో విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ హాల్ లేదని, దీంతో వారు చెట్ల కింద కూర్చుని తినాల్సి వస్తోందని, వెంటనే డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్‌లో తగినన్ని క్లాస్ రూమ్‌లు లేకపోవడంతో టీచర్లు తమ స్టాఫ్ రూమ్‌లను కూడా పిల్లలకు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడిరదని అలాగే, విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా టాయిలెట్లు లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, స్కూల్‌లోని అన్ని క్లాస్ రూమ్‌లలో డిజిటల్ ప్యానల్స్ లేవని, 26 క్లాస్ రూమ్‌లోకి కేవలం 16 మాత్రమే ఉన్నాయని, ఇంకా 10 డిజిటల్ ప్యానల్స్ అవసరం ఉందని, వాటిని త్వరగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పలు సమస్యలపై ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఆర్జీ 3 అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు సంపత్, నవీన్ నాయక్, దిలీప్ తదితరులున్నారు.

# గణేష్ నవరాత్రుత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని యైటింక్లయిన్‌కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు జగన్నాథచార్యులు అధ్యక్షుడు దావు రాజిరెడ్డి అన్నారు. మంగళవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పూర్తి అయిన తర్వాత 10వ రోజు శుక్రవారం 5వ తేదీన నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద కమిటీ సభ్యులు కనీసం ఐదుగురు అయిన గణేష్ మాల ధారణ వేసుకొని పూజలు నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. గణేష్ విగ్రహాలను ప్రతిష్టించే వారు తొమ్మిది రోజులు పూజలు నిర్వహించాలని, మధ్యలో నిమజ్జనం చేయరాదని తెలిపారు. మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకొని, భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాసెట్టి వెంకటేష్, ముత్యాల బాలయ్య, మూకిరి రాజు, సూర్య ప్రకాష్, వేణుగోపాలరావు, సోమయాజులు, లింగా నాయక్, సత్తయ్య, నరసయ్య తదితరులున్నారు.

# యూరియా కొరకు రైతులు ఆందోళన చెందవద్దు

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

జూలపల్లి,ప్రభాతవార్త:



గత సంవత్సరం ఖరీఫ్ కంటే ఇప్పటి వరకే 2960 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా రైతులకు అందించడం జరిగింది. జిల్లాలో యూరియా కొరత లేదు. కొరత ఉందనే ప్రచారం వల్ల రైతులు ముందస్తుగా కొని నిల్వలు చేసుకోవడం వల్ల సన్న చిన్న కారు రైతులకు అందడం లేదు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో సెప్టెంబర్ 3న ఉత్పత్తి ప్రారంభమవుతుంది. అనంతరం యూరియా విరివిగా లభిస్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేటి నుండి సన్న, చిన్న కారు రైతులకు సంబంధిత ఏఈఓ సిఫారసు మేరకు 1 లేదా 2 బస్తాల యూరియా అందిస్తాం. ఆయన వెంట ఏడిఏ శ్రీనాథ్, ఏవో ప్రత్యూష ఉన్నారు.

# పర్యావరణానికి హితానికి మట్టి వినాయకులనే పూజించాలి

**సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**
**ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పర్యావరణానికి హితానికి మట్టి వినాయకులనే పూజించాలని సింగరేణి ఆర్జీ2జిఎం బి.వెంకటయ్యఅన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సౌజన్యంతో మట్టివిగ్రహాలను జిఎం మంగళవారం పంపిణీ చేశారు. సింగరేణి యాజమాన్యం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తుందని, ఇందులో బాగంగా పర్యావరణహిత మట్టి వినాయకులను ఉచితంగా అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, వకీల్‌పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎస్ఇ పర్చేజ్ పండరినాద్, పర్యావరణ అధికారి వేణు కుమార్, డివైఎస్ఇ వినయ్ సాగర్, డివైపిఎంలు వేణు గోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్, ఐటి మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ, జిఎం ఆఫీస్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించి.. పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మట్టి వినాయకులను పూజించి.. పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని బిజెపి నాయకులు అన్నారు. బిజెపి యైటింక్లయిన్‌కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో కాలనీ 250 మట్టి వినాయకులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో నీటి కాలుష్యం పెరుగుతుందని, ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల శశి కుమార్, కందుల నరహరి, ఆకుల కుమార్ గౌడ్, మారెపెల్లి శ్రీనివాస్, మహిళా నాయకురాలు మీనుగు మనోహర, ఐలవేని అనిల్ కుమార్, గంధం శంకర్, నాగేందర్, శ్రీరాముల వెంకటేశ్వర్లు, అంకం కుమార్, ముత్యాల బాలయ్య, ముదాం సత్తయ్య, సురేష్ తదితరులున్నారు.

# గోసిక మోహన్, గౌతం గోవర్ధన్ ఎన్నిక పట్ల అభినందలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా గోసిక మోహన్, గౌతం గోవర్ధన్ ఎన్నిక పట్ల సిపిఐ కమాన్ పూర్ మండల సమితి తరుపున మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. గౌతమ్ గోవర్ధన్, గోశిక మోహన్‌లు రాష్ట్ర పార్టీ నాయకత్వం రాష్ట్ర సమితి సభ్యులుగా అవకాశం కల్పించడం హర్శనీయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు వారు చేపట్టాలని ఆకాంక్షించారు. వారి ఎన్నిక పట్ల కమాన్‌పూర్ మండలం కౌన్సిల్ సభ్యులు జిగురు రవీందర్, ఎల్.ప్రకాష్, కోండ్ర సత్యనారాయణ, బి.శ్యాంసన్, కొంకటి రాజయ్య, నల్లూరి రామ్మూర్తి, సాంబశివ రావు, ఆవుల రవికుమార్, బుర్ర తిరుపతి హర్షం వ్యక్తం చేశారు .